సాక్షి 24|7
కర్నూలు
సోమవారం 21-8-2017

వర్షంలోనూ పోటెత్తిన
అభిమానం

- జననేత జగన్‌ను చూసేందుకు వర్షంలోనే వేచిచూసిన ప్రజలు
- అడుగడుగునా జగనన్నకు బ్రహ్మరథం
- పేదలకు ఇళ్లు కట్టించి రిజిష్టర్ పత్రాలు అందిస్తామన్న జగన్
- మోసపూరిత సీఎంను ఇంటికి సాగనంపాలని పిలుపు

2లో

నంద్యాలలోని సంజీవనగర్‌లో అక్కాచెల్లెళ్లను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న



మీ కోసం ఎంతో చేశా

- ఉప ఎన్నికలో గెలిపించండి
- ముస్లింలు, డ్వాక్రా మహిళలతో సీఎం
- భవిష్యత్తులో ఏమి చేస్తారనేది చెప్పని వైనం
- ఆయన మాట్లాడుతుండగానే బయటకెళ్లిన మహిళలు



డ్వాక్రా మహిళల సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

సాక్షి బృందం, నంద్యాల: 'మీ కోసం ఎంతో చేశా. కావున ఉప ఎన్నికల్లో గెలిపించాల'ని ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లింలు, డ్వాక్రా మహిళలను కోరారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో వారితో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. మైనారిటీల

మిగతా 2వ పేజీలో ▶

నేటితో ప్రచారానికి తెర 3లో

వర్షంలోనూ పోటెత్తిన అభిమానం

సాక్షి బృందం, నంద్యాల :

నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 12వ రోజు రోడ్‌షో వర్షంలో సాగింది. జోరుగా వర్షం కురుస్తున్నా తడిసి ముద్దయినా యధావిధిగా ప్రచారం కొనసాగింది. ఆదివారం రోడ్‌షో ప్రారంభమైన సంఘమిత్ర నుంచే వర్షం ప్రారంభమైంది. వర్షాన్ని ఏమాత్రం లెక్క చేయకుండా జగన్‌మోహన్‌రెడ్డి ప్రచారం కొనసాగించారు. ఈ సమయంలో జగనన్నను కలిసిన ముంతాజ్ అనే అరవైఏళ్ల వృద్ధురాలు జగనన్న వచ్చాక వర్షం కురవకుండా ఉంటుందా నాయనా అంటూ వానలో నిలిచి పొంగిపోయింది. సుప్రజ అనే విద్యార్థిని వర్షంలోనే తడుస్తూ జగన్‌కు రాఖీ కట్టి సంబరపడింది. ప్రియాంకనగర్ నుంచి సూరజ్ గ్రాండ్ చేరుకునే సరికి వర్షం మరింత అధికమైంది. దీంతో అక్కడి ప్రజలు జగన్ వచ్చాడు.. వానొచ్చిందంటూ కేరింతలు కొట్టారు. అక్కడి నుంచి రోడ్ షో డేనియల్‌పురం, సంజీవనగర్, రాణి, మహారాణి టాకీస్ మీదుగా నందమూరి నగర్‌కు చేరుకుంది. జగన్ ఓ వైపు తడుస్తూనే రోడ్‌షో కొనసాగించడంతో మహిళలు, వృద్ధులు, యువకులు అన్న తేడా లేకుండా పెద్ద ఎత్తున ప్రజలు తడుస్తూనే తమ అభిమాన నేతను చూసేందుకు పోటీ పడ్డారు. వర్షంలోనే మహిళలు జగనన్నా అంటూ రాఖీలు కట్టేందుకు పోటీపడ్డారు. యువకులు బాణా సంచా కాలుస్తూ కేరింతలు కొట్టారు. నందమూరినగర్‌లోని ప్రజలందరూ చంద్రబాబు నంద్యాల వదిలాడు.. జగన్ మన ప్రాంతానికి వచ్చాడు... వర్షం కురిసిందంటూ నినాదాలు చేశారు.

అండగా ఉంటామంటూ భరోసా..

ప్రియాంక నగర్ రోడ్‌షో నుంచి ముందుకు సాగిన జననేత.. 35వ వార్డు కౌన్సిల్ సభ్యురాలు జిమ్మక్ మహబూబ్‌బీ బేగం ఇంటికి వెళ్లి ఆమె భర్త, మాజీ కౌన్సిలర్ మహబూబ్‌బాషాను కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహబూబ్‌బాషా.. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2004లో ముఖ్యమంత్రి అయ్యాక నంద్యాలకు వచ్చిన సమయంలో తన ఇంటికి వచ్చారని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు జగనన్న రావడం సంతోషదాయకమన్నారు. అప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఏం కావాలో కోరుకోమనగా కుందూనది, శ్యామకాలువ, మద్దిలేరు వాగు పొంగిపొర్లి ఇళ్లలోకి నీరు వస్తోందని తెలపడంతో శాశ్వత పనులు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సీఎం అయిన వెంటనే ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి కృషి చేయాలని జగన్‌ను కోరారు. తనకు మెదడు ఆపరేషన్ జరిగిందని తెలుసుకుని ఇంటికి వచ్చి పరామర్శించడం ఆనందంగా ఉందన్నారు. కార్పెంటర్ దాదావలి ఇంటిలోకి వెళ్లి ఆపరేషన్ చేయించుకున్న దాదావలిని జగన్ పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వైఎస్‌ఆర్‌నగర్‌లో నూర్జహాన్ ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత అదే నగర్‌లో అల్‌జామియతుల్ అరబియా అయిషా నిస్వాన్ సంస్థలోకి జగన్‌ను ముస్లింలు ఆహ్వానించడంతో అక్కడికి చేరుకుని వారితో కలిసి దువా చేశారు. డేనియల్ పురంలో సీఎస్ఐ క్రైస్ట్ చర్చిలో పాస్టర్ ప్రసాదరావు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

అడుగడుగునా బ్రహ్మరథం...

జననేత జగన్‌కు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సంఘమిత్ర కాలనీలో సుధాకర్‌రెడ్డి, పూర్ణమ్మ దంపతులు జగన్‌కు హారతులిచ్చి పూలమాల వేసి స్వాగతం పలికారు. చెన్నారెడ్డి, పద్మావతి దంపతులు తమ ఇంటి ముందు జగన్‌కు గుమ్మడికాయతో దిష్టితీశారు. వసుంధర, రుక్షాన, అన్వర్, అభిష్ అశ్విత్, కుమారి, యామిని, సుజాత, వైఎస్‌ఆర్ నగర్‌లో వాసంతి, రామేశ్వరమ్మ ఇలా పలువురు మహిళలు జగన్‌కు గజమాలలు వేసి హారతులు ఇచ్చి వీరతిలకం దిద్ది రాఖీ కట్టారు. ఇలా అన్ని కాలనీల్లో పెద్ద ఎత్తున మహిళలు, యువకులు జగన్‌కు బ్రహ్మరథం పట్టారు. గంటల తరబడి ప్రజలు ఎదురుచూసి జననేతపై అభిమానం చాటుకున్నారు.



నంద్యాలలోని నందమూరి నగర్‌లో జోరువానలోనే ప్రజలతో కరచాలనం చేస్తున్న వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

మోసపూరిత చంద్రబాబును ఇంటికి సాగనంపుదాం..

మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మభ్యపెడుతున్న చంద్రబాబును ఇంటికి సాగనంపాలని నందమూరి నగర్, వైఎస్‌ఆర్ నగర్‌లో నిర్వహించిన బహిరంగ సభల్లో ప్రతిపక్ష నేత జగన్ ప్రజలకు పిలుపునిచ్చారు. వైఎస్‌ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నిత్యావసర దుకాణాల్లో 9 రకాల సరుకులు అందేవని నేడు బియ్యం తప్ప ఏమీ అందడం లేదన్నారు. ప్రజలు రెండు కారణాల వల్ల పేదలవుతారని, ఉన్నత చదువులు చదుకునే సమయంలో ఫీజులు కట్టలేక చదువు మధ్యలో ఆగిపోతుందని, ప్రతి పేదవాడు అస్వస్థతకు గురైతే ఆసుపత్రులకు వెళ్లి చికిత్సలు చేయించుకోవాలంటే అప్పులు చేయాల్సి ఉందని గుర్తించిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసి డాక్టర్, లాయర్, ఇంజనీర్, ఇలా ఏ ఉన్నత చదువు చదువుకోవాలన్నా ఉచిత విద్యనందించారన్నారు. కేన్సర్, కిడ్నీ, గుండె వంటి ప్రాణాంతక వ్యాధులకు ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం అందించి చిరునవ్వుతో వారిని ఇంటికి పంపించారన్నారు. నేడు అధికారంలో ఉన్న చంద్రబాబు ఈ పథకాలకు చరమగీతం పాడారని, ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు.

భయపడకుండా వైఎస్‌ఆర్‌సీపీకి ఓటు వేయండి: శిల్పా

నంద్యాల ఓటర్లు భయపడకుండా వైఎస్‌ఆర్‌సీపీకి ఓటు వేసి గెలిపించాలని పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి కోరారు. నందమూరి నగర్, వైఎస్‌ఆర్‌నగర్‌లో జరిగిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ ఏ కాలనీలోని ప్రజల ఇళ్ల పట్టాలు రద్దు కావని, రేషన్‌కార్డులు, పింఛన్లు తొలగించరని తెలిపారు. ఈ విషయంలో టీడీపీ నాయకుల బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని, అండగా ఉంటామన్నారు. 2004లో ఈ కాలనీలకు రహదారులు, మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం లేదని, మూడు బోర్లు వేసి నీరందించానని అప్పటి నుంచి ఈ కాలనీ అభివృద్ధికి కృషి చేశానని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ చలువతో ఈ రెండు కాలనీలను మున్సిపాల్టీలో కలిపారని పేర్కొన్నారు. ధర్మం వైపు నిలిచి ఓటు వేయాలని ప్రజలను కోరారు.

పేదలకు ఇళ్లు కట్టి రిజిస్టర్ పత్రాలు అందిస్తాం..

'నంద్యాల వైఎస్‌ఆర్ నగర్ కాలనీవాసులు ఇళ్లు లేవని ఆందోళన చెందవద్దు.. అండగా నేనున్నాను.. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి పేదవాడికీ ఇళ్లు కట్టించి రిజిస్టర్ పత్రాలు అందిస్తాం' అని జగన్‌మోహన్‌రెడ్డి పేద కుటుంబాలకు భరోసా ఇచ్చారు. తన తండ్రి వైఎస్‌ఆర్.. కాలనీకి 4500 ఇళ్లు మంజూరు చేశారని, ఇంకా 2వేల ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పనులు చేయిస్తామని హామీ ఇచ్చారు. తమ కాలనీని ఖాళీ చేయాలని ప్రభుత్వం హుకుం జారీ చేసిందని ఎస్సార్బీసీ కాలనీకి చెందిన నరసింహారావు .. జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తేగా కాలనీ ప్రజలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పదకొండు గంటలపాటు సాగిన ఈ రోడ్‌షోలో పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత పాల్గొన్నారు.

మీ కోసం ఎంతో చేశా

▶ మొదటి పేజీ తరువాయి

సంక్షేమానికి కృషి చేస్తానని, వారి అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నానని చెప్పారు. నంద్యాలలో చేస్తున్న అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఆదరించాలన్నారు. డ్వాక్రా మహిళల కోసం ఎంతో చేశానని, ఉపఎన్నికల్లో ఒక్కొక్క మహిళ నాలుగు ఓట్లు వేయించాలని సూచించారు. రుణాలు మాఫీ చేయడంతో పాటు కొత్త రుణాలు ఇప్పించానన్నారు. ఓటర్ల చేతులు పట్టుకొనైనా టీడీపీకి వేయించాలన్నారు.

ఏం చేస్తారో చెప్పకుండానే..

ముస్లింల సమావేశానికి వచ్చిన సీఎం వారి సంక్షేమానికి ఏం చేస్తారో స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో ఆ వర్గం ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలకు ఎలాంటి మేలు చేస్తారో చెప్పకుండా రాజకీయ అంశాలు మాట్లాడడం సరైంది కాదని చర్చించుకున్నారు. భవిష్యత్తులో ఏం చేస్తారో చెప్పకుండా జగన్, శిల్పాపై రాజకీయ కోణంలో మాట్లాడుతుండడంతో అసహనానికి గురైన మహిళలు ఈ విషయాలు తమకెందుకంటూ సీఎం ప్రసంగం పూర్తికాక ముందే లేచి బయటకెళ్లారు.



తమను వీధిన పడేశారంటూ ముస్లింల సదస్సులో సీఎంను నిలదీస్తున్న ఆర్టీసీ మాజీ ఉద్యోగులు



సీఎం మాట్లాడుతుండగానే సమావేశం నుంచి లేచి వెళ్లిపోతున్న డ్వాక్రా మహిళలు

మధ్యలోనే ప్రసంగం ఆపేసిన నౌమన్..

ఉర్దూ అకాడమీ చైర్మన్ నౌమన్ తన ప్రసంగాన్ని మధ్యలోనే ఆపేశారు. ఆయన మాట్లాడుతుండగా మహిళలు ఒక్కొక్కరు లేచి హాలు నుంచి బయటకు వెళ్తుండడంతో ఎమ్మెల్సీ ఫరూక్ ఆయన వద్దకు వెళ్లి విషయాన్ని చెప్పి ప్రసంగాన్ని ఆపాల్సిందిగా కోరారు. అప్పటికి సీఎం ప్రసంగం ప్రారంభం కాకపోవడంతో నౌమన్ మధ్యలోనే ఆపేశారు. దీంతో ఆయన అనుచరులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే మహిళలు బయటకు వెళ్లకుండా తలుపులు వేసి బలవంతంగా కూర్చోబెట్టారు. సమావేశంలో మంత్రి కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఫరూక్, పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, నాయకులు ఏవీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బలిజల సమావేశంలో అసంతృప్తి సెగ

నంద్యాల టౌన్ హాలులో బలిజలతో సమావేశమైన సీఎం చంద్రబాబుకు అసంతృప్తి సెగ తగిలింది. ఆత్మీయ సమావేశమంటూ పిలిచి.. తమకు ఏమి చేస్తారో చెప్పకుండా పార్టీకి ఓటు వేయాలని కోరడంతో బలిజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి అభివృద్ధి చేస్తారో ముందు చెప్పాలని ప్రశ్నించారు. దీంతో ఆయన అసహనానికి గురయ్యారు.

'స్థానికులకు ఓటు వేయండి '



మాట్లాడుతున్న శిల్పా చక్రపాణిరెడ్డి, చిత్రంలో ఎంపీ అవినాష్‌రెడ్డి



ఫ్యాన్ ఇలా గిరగిరా తిరగాలి...

నంద్యాల అర్బన్: ' ఏ వార్డు ఎక్కడుందో.. ఏ వీధి ఎక్కడికి వెళ్తుందో తెలియని వారు ప్రజా సేవ ఎలా చేస్తారు. నంద్యాలలో నాయకులకు కొదవ లేదు. ఎక్కడి నుంచో వచ్చి నంద్యాల సమస్యలు తెలియని వ్యక్తులకు ఓటు ఎలా వేస్తారు.. విజ్ఞతతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చింది' అని కడప ఎంపీ అవినాష్‌రెడ్డి అన్నారు. ఎన్నో ఏళ్లుగా నంద్యాల అభివృద్ధి, అరుంధతి నగర్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న శిల్పా సోదరులను ఆదరించాలని కోరారు. పట్టణంలోని 1వ వార్డు అరుంధతీనగర్‌లో సోమవారం ఆయన రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక దేవాలయ సమీపంలో కౌన్సిలర్ కన్నమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఆమె ఏమైనా లేడీ డానా...

'శిల్పా సోదరులను నంద్యాల విడిచి వెళ్లేలా చేస్తామని చెప్పిన మంత్రి అఖిలప్రియ ఏమైనా లేడీ డానా' అని మాజీ ఎమ్మెల్సీ చక్రపాణిరెడ్డి ప్రశ్నించారు. ఆళ్లగడ్డ ఆగడాలు ఇక్కడ చేస్తే సహించబోమన్నారు. పార్టీ ఫిరాయించి మంత్రి పదవి అనుభవిస్తున్న అఖిలప్రియ ఇప్పటికీ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేగానే అసెంబ్లీ రికార్డుల్లో ఉందన్నారు. తాను పార్టీ మారిన మరుక్షణమే టీడీపీకి రాజీనామా చేశానన్నారు. నీతి నిజాయితీ ఉంటే మంత్రి రాజీనామా చేసి తిరిగి గెలవాలని సవాల్ విసిరారు. ఎస్సీ, ఎస్టీల గురించి చులకనగా మాట్లాడిన ప్రభుత్వ పెద్దల చెంప పగలగొట్టేలా తీర్పు ఇవ్వాలన్నారు. ఓటమి ఖరారు కావడంతోనే సీఎం చంద్రబాబు తన స్థాయి మరిచి మాట్లాడుతున్నారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రోడ్‌షోలు విజయవంతం కావడంతో సీఎం పలుమార్లు నంద్యాల పర్యటనకు రావాల్సి వచ్చిందన్నారు. ఎవరెన్ని చేసినా వైఎస్సార్ సీపీ విజయాన్ని ఆపలేరన్నారు. విజయం వైఎస్సార్సీపీ ముంగిట ఉందని, రెచ్చగొడితే కోపతాపాలకు పోవద్దని, ఫలితం వచ్చేంత వరకు మౌనంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో కల్లూరి రామలింగారెడ్డి, మాజీ కౌన్సిలర్ మునెయ్య, ఎర్రన్న, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారానికి నేటితో తెర

- సాయంత్రం 6 గంటల తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలందరూ జిల్లా వీడాలి
- వీవీ ప్యాట్‌తో రహస్య ఓటింగ్‌కు భంగం వాటిల్లదు
- ఓటర్లయిన వారు ఎక్కడ ఉద్యోగం చేస్తున్నా సెలవు వర్తింపు
- ఏఎస్‌డీ లిస్ట్‌లో ఉన్న ఓటర్లు ఏదో ఒక గుర్తింపు కార్డు చూపి ఓటు వేయొచ్చు
- విలేకర్ల సమావేశంలో కలెక్టర్ సత్యనారాయణ వెల్లడి


మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు (అగ్రికల్చర్): నంద్యాల ఉప ఎన్నిక ప్రచారం సోమవారం సాయంత్రానికి ముగుస్తుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణ తెలిపారు. 21వ తేదీ 6 గంటల తర్వాత రాజకీయ పార్టీలు ఎలాంటి ప్రచారాలు నిర్వహించ రాదని చెప్పారు. ఆదివారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లతో సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారం సమయం ముగిసిన తర్వాత మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర స్థానికేతరులు జిల్లాను వదలి వెళ్లాలని ఆదేశించారు. ప్రచారం గడువు ముగిసిన తర్వాత అన్ని లాడ్జిలు, హోటళ్లు తనిఖీ చేసి స్థానికేతరులను బయటికి పంపే విధంగా పోలీసులకు ఆదేశాలు ఇచ్చామని స్పష్టం చేశారు. పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. నంద్యాల నియోజకవర్గంలో ఓటర్లయిన వారు జిల్లాలో ఎక్కడ ఉద్యోగం చేస్తున్నా 23న వారికి వేతనంతో కూడిన సెలవు వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు.

ఏఎస్‌డీ లిస్ట్‌లో 24,748 మంది ఓటర్లు

నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,18,858 మంది ఉండగా 1,94,110 మందికి ఓటరు స్లిప్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగిలిన 24,748 మంది ఓటర్లను ఏఎస్‌డీ లిస్ట్ (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్)లో పెట్టామని, ఇందులో డబుల్ ఓటర్లు ఉంటారని, వీరు ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ సూచించిన గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపాల్సి ఉంటుందని వివరించారు. ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంకు పాసుపుస్తకం, పాస్‌పోర్టు, ఎన్‌ఆర్‌ఇజీఎస్ జాబ్ కార్డు, ఫొటో కలిగిన పెన్షన్ డాక్యుమెంట్, ఉద్యోగులయితే సంబంధిత అధికారి జారీ చేసిన గుర్తింపు కార్డు, విద్యార్థులయితే విద్యాసంస్థ ఇచ్చిన గుర్తింపు కార్డు తదితర వాటిల్లో ఏదో ఒకటి చూపి ఓటు వేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

ఎన్నికల సంఘం కోరితే నివేదిక పంపుతాం

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు విరుద్ధంగా రాజకీయ పార్టీలు నంద్యాలలో కులాలు, మతాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ ఓట్లు అడుగుతున్నారని దీనిపై చర్యలు తీసుకుంటున్నారా అంటూ ఒక విలేకరి ప్రశ్నించగా కలెక్టర్ స్పందించారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఎన్నికల్లో కులం, మతం పేరుతో ఓట్లు అడగరాదని, దీనిపై ఎన్నికల కమిషన్ నివేదిక అడిగితే పంపుతామని స్పష్టం చేశారు.

ఓటు ఎవరికి పడిందో తెలుసుకునే అవకాశం ఓటరుకు మాత్రమే

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలకు మొదటి సారిగా వీవీపీఏటీను అనుసంధానం చేస్తున్నామన్నారు. ఓటర్లు బ్యాలెట్ యూనిట్‌పై గుర్తు నొక్కిన వెంటనే ఏ గుర్తుకు ఓటు వేశారో ఆ గుర్తుకు పడిందా లేదా అని వెంటనే బ్యాలెట్ యూనిట్‌కు పక్కనే ఉన్న స్క్రీన్‌పై ఏడు సెకండ్ల పాటు చూసుకోవచ్చన్నారు. ఓటర్లు ఓటు ఎవరికి వేశారనేది ఓటరుకు తప్ప ఇతరులకు ఎంత మాత్రం తెలిసే అవకాశం లేదని వివరించారు. ఇటీవల వరకు జరిగిన ఎన్నికల్లో ఒక గుర్తుకు ఓటు వేస్తే మరో గుర్తుకు ఓటు పడుతుందనే విమర్శలు వచ్చిన నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఈ ఏర్పాటు చేసిందన్నారు. వీవీప్యాట్‌తో రహస్య ఓటింగ్‌కు ఎటువంటి భంగం వాటిల్లదని స్పష్టం చేశారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు వేయాలన్నారు.

215 పోలింగ్ కేంద్రాలు తీవ్ర సమస్యాత్మకం

నంద్యాల నియోజకవర్గంలో 255 పోలింగ్ కేంద్రాలు ఉండగా 40 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని మిగిలినవన్నీ తీవ్ర సమస్యాత్మకమైనవేనని కలెక్టర్ తెలిపారు. 141 పోలింగ్ కేంద్రాలు హైపర్ సెన్సిటివ్, 74 పోలింగ్ కేంద్రాలు సెన్సిటివ్‌గా గుర్తించామని వీటి దగ్గర కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పెద్ద ఓటర్ల జాబితాలో పేరు కలిగిన ప్రతి ఒక్కరు విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటికే పోలింగ్ సిబ్బందికి, సూక్ష్మ పరిశీలకులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చామని వివరించారు. సాధారణ వెబ్ క్యాసింగ్‌తో పాటు, అన్ని పోలింగ్ కేంద్రాలకు సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు వివరించారు. పోలింగ్ 23న ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందన్నారు. నంద్యాల నియోజకవర్గంలోని 20, 26, 120, 220 మోడల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు తెలిపారు.

పటిష్ట బందోబస్తు

- సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- ఎన్నికల ప్రక్రియనంతా వీడియో చిత్రీకరణ
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పారా మిలటరీ బలగాల మోహరింపు
- జిల్లా ఎస్పీ గోపినాథ్‌జట్టి


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ గోపినాథ్ జట్టి

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికకు పకడ్బందీగా బందోబస్తు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ గోపినాథ్ జట్టి తెలిపారు. పట్టణంలోని మార్కెట్‌యార్డులో ఆదివారం ఎస్పీలు, డీఎస్పీలతో కలిసి పోలీస్ సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23న నిర్వహించే పోలింగ్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిఘా కట్టుదిట్టం చేశామన్నారు. పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకున్నామన్నారు. నంద్యాలలో ఉండే సిబ్బందితోపాటు ఇతర జిల్లాల సిబ్బంది, పారామిలటరీ బలగాలతో బందోబస్తు చేపడుతున్నామన్నారు. పోలీసులు అప్రమత్తంగా ఉండి బాధ్యతాహితంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియ అంతా వీడియో చిత్రీకరణ చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతి పోలింగ్ బూత్ వద్ద బాడీఓన్ కెమెరాలు, సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఎవరైనా గ్రామాల్లో సమస్యలు సృష్టించినా, ప్రశాంత వాతావరణానికి భంగం కల్గించినా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా సిబ్బంది సహకరించాలని కోరారు. ఉప ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో ఓఎస్‌డీ రవిప్రకాష్, అడిషనల్ ఎస్పీలు వెంకటేష్, రుషికేశవరెడ్డి, డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

సీఎం ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు

ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కన్వీనర్ లక్ష్మణ్‌రెడ్డి



ఓటర్లతో ప్రమాణం చేయిస్తున్న ఎన్నికల నిఘా వేదిక నాయకులు

నంద్యాల: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నంద్యాలలో కులాలు, మతాల వారీగా సమావేశాలు నిర్వహించి ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కన్వీనర్ లక్ష్మణ్‌రెడ్డి విమర్శించారు. పట్టణంలోని సాయిబాబానగర్ కూడలిలో ఆదివారం నిఘావేదిక, 1,2,3 స్వచ్ఛంద పాలిటిక్స్ సంస్థల ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ అభ్యర్థికి ఓటు వేయకపోతే అభివృద్ధి ఆగిపోతుందని ప్రచారం చేస్తూ ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో ఈవీఎంలకు వీవీప్యాట్‌లను అనుసంధానం చేసి తద్వారా ప్రతి ఓటరు తన ఓటు ఎవరికి వేసింది తెలుసుకోవచ్చన్నారు. ప్రతి రోజు 8వేల మంది రోజులవారీ కూలీలు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారని, వీరికి రోజుకు రూ. 200 నుంచి రూ. 300 చెల్లిస్తూ ప్రధాన రాజకీయపార్టీలు ప్రచారం నిర్వహిస్తున్నాయన్నారు. మాజీ కౌన్సిలర్, సీపీఎం నేత శంకరయ్య మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని విమర్శించారు. మద్యం, డబ్బులతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారన్నారు. ఎన్నికల నిఘా వేదిక బృందాలు ఈ నెల 23న సమస్యాత్మక ప్రాంతాల్లో పర్యటించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా తోడ్పాటునందిస్తాయన్నారు. 1,2,3 స్వచ్ఛ పాలిటిక్స్ వ్యవస్థాపకులు బడేజానీ మాట్లాడుతూ ప్రతి ఓటరు ఐడీని ఆధార్‌తో అనుసంధానించి బోగస్ ఓట్లను ఏరివేయాలన్నారు. కులాలు, మతాలకు అతీతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు.

నంద్యాల ఉప ఎన్నికల్లో రూ.1.08 కోట్లు సీజ్

కర్నూలు(అగ్రికల్చర్): నంద్యాల ఉప ఎన్నికలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు తరలిస్తున్న నగదుపై ప్రత్యేక తనిఖీ బృందాలు దృష్టిని మరింత పెంచాయి. ప్రచారం ముగింపు దశకు చేరడంతో భారీగా కరెన్సీ కట్టలు బయటికి వస్తున్నాయి. ఓటర్లపై నోట్ల వర్షం కురిపించి ఎన్నికల్లో గెలుపొందడానికి అధికార పార్టీ నేతలు ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. శుక్రవారం వరకు ఎన్నికల యంత్రాంగం జిల్లా సరిహద్దులు, నంద్యాల నియోజకవర్గంలోని చెక్‌పోస్టుల్లో రూ.1,08,70,650 స్వాధీనం చేసుకున్నారు. ఇందులో అత్యధిక మొత్తం తెలుగుదేశం నేతల నుంచి స్వాధీనం చేసుకున్నదని సమాచారం. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడంలో పోలింగ్‌కు ముందు రోజులు అత్యంత కీలకమైనవి కావడంతో తనిఖీలను ముమ్మరం చేశారు. సీజ్ చేసిన మొత్తం రూ.10 లక్షల వరకు కర్నూలు సబ్ ట్రెజరీలో డిపాజిట్ చేయగా, మిగిలినది నంద్యాల సబ్ ట్రెజరీలో డిపాజిట్ చేశా రు. సీజ్ చేసిన మొత్తానికి తగిన డాక్యుమెంట్లు చూపితే విడుదల చేయడానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు.

ఉప ఎన్నికకు ముగ్గురు పరిశీలకులు

నంద్యాల సాక్షి బృందం: నంద్యాల ఉప ఎన్నిక పరిశీలకులుగా ముగ్గురు అధికారులను ఎన్నికల కమిషన్ నియమించింది. ఆదివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో ఐఏఎస్ హిమాన్స్ జ్యోతి చౌదరి, ఐపీఎస్ డేవిడ్ సన్స్, ఐఆర్‌ఎస్ ముఖాబికేయన్ విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ఖర్చుల పరిశీలన, శాంతిభద్రతల పర్యవేక్షణ, సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు తమను నియమించినట్లు తెలిపారు. పట్టణంలోని, గోస్పాడు పరిధిలోని పోలింగ్ బూత్‌లను పరిశీలించామన్నారు. ఓటర్లకు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో వెల్దుర్తి తహసీల్దార్ రామాంజనేయులు నాయక్, సీనియర్ అసిస్టెంట్, మనోహర్ తదితరులు ఉన్నారు.

దళిత ద్రోహి చంద్రబాబు


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరుగ నాగార్జున, చిత్రంలో ఎమ్మెల్యేలు నారాయణస్వామి, సంజీవయ్య, తదితరులు

నంద్యాల వ్యవసాయం: రాష్ట్రంలోని దళితులకు ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటి నెరవేర్చకుండా మోసం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళిత ద్రోహిగా నిలిచారని ఎమ్మెల్యేలు నారాయణస్వామి, కలివేటి సంజీవయ్య, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షుడు మేరుగ నాగార్జున విమర్శించారు. ఆదివారం నంద్యాలలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కేబినేట్‌లోని మంత్రులు దళితులను అవమానపరుస్తున్నా చంద్రబాబు నాయుడు ఏమీ తెలియనట్లుగా నటిస్తున్నారని ఎద్దేవా చేశారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీ, ఎస్టీలు, బీసీ నాయకులపై ఓట్ల కోసం పోలీసులచే దాడులు నిర్వహించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఇటువంటి భయాలకు ఎవరూ భయపడరని, నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీకి గుణపాఠం చెబుతామన్నారు. దివంగత రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, తదితర పథకాలకు తూట్లు పొడిచిన ఘనత చంద్రబాబుదేనన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రజలను భాగా ప్రభావితం చేస్తున్నాయన్నారు. ప్రజలంతా 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టి జగనన్ను సీఎం చేస్తారన్నారు. శిల్పా మోహన్‌రెడ్డి నంద్యాల పట్టణంలో ఎవరూ చేయనటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించారన్నారు. మంచి మనిషిగా గుర్తింపు ఉన్న శిల్పాను అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలన్నారు.

కర్నూలు | సోమవారం | ఆగస్టు | 21 | 2017 సాక్షి

భవిష్యం

మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.



కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు

కర్నూలు సేవలు

సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	ఆది
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

డ్రామా శిక్షణ కేంద్రాలు

శాంతి చిత్రకళా సమితి	9963368579
లలిత కళాసమితి కళా సమాజం, సి–క్యాంప్	270667
విశ్వ కళా సాహితి సమితి, మార్కెట్ యార్డు వద్ద	94940 48992
కళావాహిణి, రైల్వే స్టేషన్ వద్ద	93945 15510
మారుతి కళాసమితి, రైల్వే స్టేషన్ నీళ్ల ట్యాంకు వద్ద	99087 19635
గురు రాఘవేంద్ర కళాసమితి	93999 74247
రంగ మాధురీ కళాసమితి, గురు బ్రహ్మనగర్	98662 11571
నవరస నాట్య కళాసమితి	97016 04727
శివ వెంకటసాయి కళాసమితి	99087 19635
రంగస్థల కళాకారుల సంక్షేమం, త్రిలింగ భవన్ పాతబస్టాండ్	96762 35517

సంగీత కళాశాలలు

ప్రభుత్వ శారద సంగీత కళాశాల, ఎన్ఆర్‌పేట	221860
శ్రీ సాయి సరస్వతి సంగీత నిలయం, శ్రీ నగర్ కాలనీ	97045 75159, 98856 59123
శ్రీ సాయి సంగీత నిలయం	99088 64168
ప్యాషన్ మ్యూజిక్ అకాడమీ	99598 57659

డ్యాన్స్ శిక్షణ కేంద్రాలు

నృత్యజ్యోతి డ్యాన్స్ శిక్షణా కేంద్రం, గాంధీ నగర్	97039 93841
న్యూ పవర్ డ్యాన్స్ అకాడమీ, శకుంతల కళ్యాణ మండపం ఎదురుగా	98491 58848
సాయి గణేష్ నృత్య కళామందిర్	9949798717
కర్నూలు సైక్లోన్ డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్	9949812212

మ్యూజియం

పురావస్తు శాఖ ప్రదర్శనా కేంద్రం, గౌరి గోపాల్ ఎదురుగా, కిసాన్ ఘాట్	279708

ఆడిటోరియాలు

సునయన ఆడిటోరియం, కలెక్టరేట్	277168
లలిత కళాసమితి, సి–క్యాంప్ సెంటర్	270667
మున్సిపల్ ఓపెన్ థియేటర్, పాతబస్టాండ్	98499 08499
అంబేద్కర్ భవన్, రాజ్‌విహార్	98499 03641

టెలిఫోన్ ఫిర్యాదులు

ఫ్రీకాల్ (కంప్యూటర్ వాయిస్)	198
వెంకటరమణ కాలనీ ఎక్స్ఛేంజ్	252198
కలెక్టరేట్ ఎక్స్ఛేంజ్	277198
కృష్ణా నగర్ ఎక్స్ఛేంజ్	232198
బి–క్యాంప్ ఎక్స్ఛేంజ్	272198
హెడ్ పోస్టాఫీసు ఎక్స్ఛేంజ్	242198
ఎస్‌ఏపీ క్యాంపు ఎక్స్ఛేంజ్	259198
శ్రీనివాస నగర్ మెయిన్ బ్రాంచ్	228884

విద్యుత్ ఫిర్యాదులు

సెంట్రల్ సెక్షన్, పవర్ హౌస్	221919, 221918
బళ్లారి రోడ్డు సెక్షన్	250577
ఇండస్ట్రియల్ ఎస్టేట్	233304
బి–క్యాంపు సెక్షన్	229862
ఓల్డ్ టౌన్ సెక్షన్	240276

హస్త కళలు

విష్ణు హాండీక్రాఫ్ట్స్ ఎంపోరియం	249887

ఎమర్జెన్సీ సర్వీసెస్



పోలీసు	100
అంబులెన్స్	108
అగ్నిమాపకం	101
నేర నిరోధక విభాగం	1090
ట్రాఫిక్ సహాయం	1073
విద్యుత్ ఫిర్యాదులు	155333
ఆరోగ్య సమాచారం	104
ఫ్రీ సర్వీస్ (ఆరోగ్యం)	102

బ్లడ్ బ్యాంకులు

ప్రభుత్వాసుపత్రి బ్లడ్ బ్యాంక్	255423
రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్	255347
'విశ్వభారతి' బ్లడ్ బ్యాంక్	229294
ఆర్ఆర్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్	223131

24 గం. మెడికల్ షాపులు

గౌరిగోపాల్	255499
సాయి గణేష్ (ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో)	255513
సాయి ఫార్మసి (ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో)	255065
అపోలో బుధవారపేట	279735
అపోలో గాంధీ నగర్	278968
అపోలో వన్‌టౌన్	243001
ఆర్‌కె మెడికల్ హాల్(కర్నూలు హార్ట్ అండ్ బ్రైన్ సెంటర్)	255966
శ్రీ గాయత్రి మెడికల్స్, శ్రీనివాస టాకీస్ పక్కన	9885906664

జిల్లా పోలీసు సమాచారం

కర్నూలు రేంజ్ డిఐజి	9440627214
ఎస్పీ కార్యాలయం	225700
ఎ.ఎస్.పి	94407 95501
కర్నూలు డీఎస్పీ	9440795511
కంట్రోల్ రూం	100, 221001
కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్	220093
ట్రాఫిక్ పోలీస్ స్టేషన్	246100
వన్ టౌన్ పోలీస్ స్టేషన్	240012
టు టౌన్ పోలీస్ స్టేషన్	220189
3వ పట్టణ పోలీస్ స్టేషన్	277187
4వ పట్టణ పోలీస్‌స్టేషన్	259462
నేర పరిశోధనా కేంద్రం (సీసీఎస్)	220033
ఉలిందకొండ పోలీస్ స్టేషన్	237133

పెద్దాసుపత్రిలో నేటి ఓపీ

ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు రోగులకు చికిత్స చేస్తారు

ఓపీ నెం.	డిపార్టుమెంటు	డాక్టరు పేరు
09	జనరల్ మెడిసిన్	డా.సుధాకర్
14	జనరల్ సర్జరీ	డా.కృష్ణానాయక్
34,35	స్రీవ్యాధులు(గైనిక్)	డా.జ్యోతిర్మయి
17	చిన్నపిల్లల వ్యాధులు(పీడియాట్రిక్)	డా.జీఎస్.రామప్రసాద్
27	చెవి, ముక్కు, గొంతు(ఈఎన్‌టీ)	డా.శేషప్రసాద్
06	ఆర్థోపెడిక్(ఎముకల వ్యాదులు)	డా.రఘునందన్
25	చర్మవ్యాధులు,సుఖవ్యాధులు	డా.ఐసీ.రెడ్డి
31	దంతచికిత్స	డా.ఉషారాణి
29	అంటువ్యాధులు	డా.శ్రీకాంత్
30	మానసిక వ్యాధులు	డా.రంజిత్‌కుమార్
38	క్యాన్సర్	డా.ఉమామహేశ్వరరెడ్డి
05	న్యూరాలజి	డా.శ్రీనివాసులు
24	ప్లాస్టిక్‌సర్జరీ	డా.మంజులాబాయి
26	గ్యాస్ట్రోఎంట్రాలజి(జీర్ణాశయ వ్యాదులు)	డా.శంకర్‌శర్మ

ఉరుకుంద ఈరన్న స్వామి సమాచారం

కౌతాళం: వేకువజామున 4.00 అభిషేకం
4.15.నుంచి 4.30 వరకు మహా మంగళహారతి
4.30నుంచి 4.45వరకు బిందుసేవ
4.45నుంచి భక్తులకు దర్శనం
రాత్రి 10.00 గంటలకు మహా మంగళహారతి

శాశ్వత పూజలు :
అష్టోత్తర శతనామార్చన – రూ.500
ప్రాకారోత్సవ సేవ–రూ.2500
ఆకుపూజ– రూ.1000

ఆర్జిత సేవా టికెట్లు :
వివాహకట్టడి–రూ500
కళ్యాణవస్త్రం పూజ–రూ50
అష్టోత్తరం–రూ.50
అభిషేకం–రూ.250
ప్రాకారోత్సవ సేవ– రూ.400
ప్రత్యేక దర్శనం– రూ.10

రూములు బుకింగ్
– వీరేష్ : 9441336349
ఈవో –మల్లికార్జునప్రసాద్ : 9491000738
పాలక మండలి – చైర్మన్ చెన్నబసప్ప : 9553109333
ప్రధాన అర్చకుడు – ఈరప్పస్వామి : 9440553870
ఉప ప్రధాన అర్చకుడు – మహాదేవస్వామి : 9441336308

తిరుమల సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం

గదుల వివరాలు:

ఉచిత గదులు –	ఖాళీ లేవు
రూ.50 గదులు –	ఖాళీ లేవు
రూ.100 గదులు–	ఖాళీ లేవు
రూ.500 గదులు–	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ –	ఖాళీ లేవు
వసంతోత్సవం –	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం –	ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ
– విశేష పూజ

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవులు, పశ్చిమ తీరం, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్తాన్, తూర్పు, మధ్య భారతంలోని మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు కురవచ్చు.

గతరాత్రి వాతావరణం

గరిష్టం కనిష్టం
29.1°/23.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 జనపథం
మ.12.00 ఫస్ట్ హాఫ్ ప్రైమ్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సాగరసంగమం
ఉ.09.30 నాగ ప్రతిష్ఠ
మ.12.00 చిరునవ్వుతో
సా.06.00 వాసు
రా.09.00 మృగరాజు



మూవీస్ నౌ
ఉ.09.00 డెమాలిషన్ మ్యాన్
ఉ.11.15 సిటీ లైట్స్
మ.01.00 యాంట్-మ్యాన్
సా.06.20 మ్యాన్ ఆఫ్ స్టీల్
రా.11.50 సూపర్‌మ్యాన్ 2



హెచ్‌బీవో
ఉ.07.21 10.000 బి.సి.
ఉ.09.20 ద గాడ్‌ఫాదర్
మ.12.29 ద హ్యాంగోవర్-2
సా.04.15 ద డార్క్ నైట్ రైజెస్
రా.07.16 ఫైనల్ డెస్టినేషన్ 5



స్టార్ మూవీస్
ఉ.06.45 గాడ్జిల్లా
మ.01.17 లైఫ్ ఆఫ్ పై
సా.06.18 స్పైడర్ మ్యాన్ 2
రా.09.00 టామ్ యమ్ గూంగ్
రా.11.18 ఇండిపెండెన్స్‌డే



మా మూవీస్
ఉ.07.00 తీన్‌మార్
ఉ.09.00 మొదటి సినిమా
మ.12.00 అసాధ్యుడు
మ.03.00 కాయ్ రాజా కాయ్
సా.05.00 ఒక లైలాకోసం



జీ సినిమా
ఉ.04.45 బిన్ బులాయే బరాతి
ఉ.09.57 మైనే ప్యార్ కియా
మ.02.13 లింగా
సా.05.29 వీర్
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2

సాక్షి
మన కర్నూలు
5 కర్నూలు | సోమవారం | ఆగస్టు | 21 | 2017



రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కర్నూలు టౌన్ - 99511 49182, రాజ్‌విహార్ - 97053 46981, అగ్రికల్చర్ -97053 46986, హాస్పిటల్-97053 46983, కొండారెడ్డి ఫోర్టు-9505880148, లీగల్ - 94408 75411, కల్చరల్ - 98493 67922, అర్బన్ - 99667 33904, ఓల్డ్‌సిటీ - 94927 86803, న్యూసిటీ - 94407 10153, సిటీ - 99514 04424, సీ క్యాంప్ - 81214 41029, కర్నూలు - 97053 48056, కర్నూలు(ఆర్‌యూ) - 98855 90542, కర్నూలు(వైఎస్‌ఆర్‌సర్కిల్) - 88011 83099

రోడ్డెక్కని అభివృద్ధి

- బాలాజీనగర్‌లో నిలిచిన రహదారి, డ్రెయినేజి పనులు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు

స్టాంటన్‌పురం పంచాయతీ పరిధిలోని బాలాజీ నగర్‌ను 2014 ఫిబ్రవరి నెలలో నగరపాలక సంస్థలో విలీనం చేశారు. పంచాయతీ నుంచి నగర పాలకకు అప్‌గ్రేడ్ కావడంతో సమస్యలు తీరి అభివృద్ధి చెందుతుందని స్థానికులు ఆశించారు. అయితే, మూడేళ్లు గడిచినా మౌలిక సదుపాయాలకు కూడా నోచుకోలేదు. ఇటీవల మంజూరు అయిన రహదారి నిర్మాణ పనులు సైతం మధ్యలోనే నిలిచిపోయాయి.

కర్నూలు (టౌన్):



నడిరోడ్డులో ఇసుక, కంకర వేసి పనులు చేపట్టని దృశ్యం

స్థానిక బాలాజీనగర్‌లోని ప్లాట్ నెంబర్ 80 ఇంటి సమీపంలో సి.సి. రోడ్లు, మురుగుకాల్వలు మంజూర య్యాయి. పనులు ఖరారు కావడంతో కాంట్రాక్టర్ ఇసుక, కంకర తెప్పించారు. రహదారి మధ్యలో పడేశారు. కాలనీలో ఉన్న చిన్నపాటి కాల్వలను వెడల్పు చేస్తామని తొలగించారు. నెల రోజులు దాటినా పనులు చేపట్టలేదు. దీంతో వర్షం నీళ్లు ఇళ్ల ముందు నిలిచిపోతున్నాయి. దీనికితోడు నడిరోడ్డులోనే ఇసుక, కంకర పడేసి పట్టించుకోకపోవడంతో రాకపోకలకు సమస్యగా మారింది. ఇక తాగునీటి సరఫరా గురించి చెప్పనక్కర లేదు. ఎప్పుడు వదులుతారో తెలియని పరిస్థితి. కొన్ని చోట్ల వీధిలైట్లు కూడా వెలగడం లేదు.

మట్టిరోడ్లే గతి

స్థానిక ఇంటి నెంబర్ 5-35-1 సమీపంలో రహ దారులు అధ్వానంగా ఉన్నాయి. ఇప్పటికి ఎర్రమట్టి రోడ్లులోనే స్థానికులు తిరుగుతున్నారు. మూడేళ్ల క్రితం నగరపాలక సంస్థలో బాలాజీనగర్ విలీనం అయినా... ఇక్కడ సి.సి.రోడ్లు పూర్తి స్థాయిలో వేయలేదు. ప్రస్తుతం వర్షాలు పడుతుండటంతో పాదచారులతో పాటు వాహనాదారులు ఇబ్బందులు పడు తున్నారు.



కాల్వలు తొలగించడంతో రోడుపై పారుతున్న మురుగు



నరకం అనుభవిస్తున్నాం

బాలాజీనగర్‌లో రోడ్డు, కాలువ పనులు ఆగిపోయినాయి. వాహనాల్లో వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నాం. ఈ విషయం నగరపాలక అధికారులకు చెప్పాం. అయినా పట్టించుకోవడం లేదు. ఆటోలు రావడం లేదు. రాత్రి వేళ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి. – దామోదర్



కాల్వలు నిర్మించాలి

ఉన్న కాల్వలు తొలగించారు. కొత్తగా నిర్మిస్తామన్నారు. పనులు మాత్రం జరగడం లేదు. పిల్లలు కాల్వలో పడితే ఎవరు బాధ్యులు. అధికారులు ఒక్కసారి ఈ కాలనీకి వస్తే సమస్యలు కనిపిస్తాయి. – వసుధ

మట్టి వినాయకులను పూజించాలి



పోస్టర్ విడుదల చేస్తున్న రాయలసీమ మహిళా సంఘ్ సభ్యులు

కర్నూలు(న్యూసిటీ): మట్టి వినాయకులను పూజించాలని రాయలసీమ మహిళా సంఘ్ జిల్లా అధ్యక్షురాలు జి. శకుంతల అన్నారు. ఆదివారం అశోక్ నగర్‌లోని అసంఘం కార్యాలయంలో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పర్యావణానికి హాని కలిగించే రసాయనాలతో తయారుచేసిన వినాయకుల విగ్రహాలను పూజించరాదని చెప్పారు. రాయలసీమ మహిళా సంఘ్ నాయకురాళ్లు తులసి, శాంతి, నరసమ్మ, శీరీష్ పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ మద్దతు

కర్నూలు(హాస్పిటల్): బ్యాంకులు ఉద్యోగులు ఈ నెల 22వ తేదీన నిర్వహించే సమ్మెకు సీఐటీయూ నగర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ యూనియన్ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. రాముడు, ఎండీ అంజిబాబు ఆదివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రవేటీకరణ, కార్పొరేట్ బాకీలను రద్దు చేయకూడదని, బ్యాంకులకు జమకాని మొండిబకాయిలను వసూలు చేయడానికి పార్లమెంటరీ కమిటీ సిఫారసులు అమలు చేయాలని, ఎఫ్‌ఆర్‌డీఐ బిల్లును ఉపసంహరించుకోవాలని తదితర డిమాండ్లతో సమ్మెకు దిగుతున్నారన్నారు.

వరుణ యాగం



వెంకటేశ్వరస్వామి దేవాలయంలో హోమం చేస్నున్న దృశ్యం

కర్నూలు(న్యూసిటీ) : లోకకల్యాణం కోసం వరుణ యాగం చేస్తున్నామని బ్రాహ్మణ వెల్‌పేర్ కార్పొరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సముద్రాల హనుమంతరావు, బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జ్వాలాపురం శ్రీకాంత్, కొనూర్ సతీషశర్మ తెలిపారు. ఆదివారం సంకల్‌బాగ్‌లోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వరుణ యాగం నిర్వహించారు. కార్యక్రమలో విరాటపర్వం, జపాలు హోమాలు చేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర నాయకులు హెచ్.కె. మనోహరరావు, రాజశేఖర్, గరుడాద్రి, దత్తాత్రేయశర్మ, మధుసూదనశర్మ, నగరపాలక కమిషన ర్ హరినాథ్ రెడ్డి, సీఐ డేగల ప్రభాకర్, భక్తులు పాల్గొన్నారు.

యువ కళాకారులను ప్రోత్సహిస్తాం

కర్నూలు(కల్చరల్) : భారతదేశంలోని సంప్రదాయ కళలను, యువ కళాకారులను ప్రోత్సహిస్తామని ఎస్వీ ఫౌండేషన్ గౌరవాధ్యక్షుడు ఎస్.వి.నాగిరెడ్డి తెలిపారు. ఎస్వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక కృష్ణానగర్‌లోని శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆధునిక నృత్యపోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ప్రతిభావంతులైన కళాకారులు ఉన్నారని, వారిని ప్రోత్సహించాల్సిన అవసరముందని చెప్పారు. ఎస్వీ ఫౌండేషన్ కార్యాధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యకర పోటీతత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. బాల్యం నుంచి కళలపై శ్రద్ధ, ఆసక్తి పెంచుకుంటే ఉత్తమ కళాకారులుగా రాణించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన విద్యార్థులు చేసిన ఆధునిక నృత్యాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సత్యనారాయణ, విజయలక్ష్మి, రమణయ్య, పల్లె గోపాల్, నైస్ స్వచ్ఛంద సంస్థ కార్యవర్గ సభ్యులు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హజ్‌యాత్రకు బయలుదేరిన అహ్మద్ అలీఖాన్

కర్నూలు (ఓల్డ్‌సిటీ): కాంగ్రెస్ పార్టీ మైనారిటీసెల్ రాష్ట్ర చైర్మన్ అహ్మద్‌అలీఖాన్ ఆదివారం తన కుటుంబ సభ్యులతో కలిసి హజ్‌యాత్రకు వెళ్లారు. పార్టీలకు అతీతంగా పలువురు ఆయన్ను పూలమాలలతో సత్కరించి, వీడ్కోలు పలికారు. వైఎస్‌ఆర్‌సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎ.రహ్మాన్, పార్టీ నాయకులు ఎస్.ఎం.డి.రఫి, మహమ్మద్ తౌఫిక్, మాజీ నేత మునీర్‌అహ్మద్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ మగ్బూల్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి షబ్బీర్, మైనారిటీసెల్ నగర అధ్యక్షుడు జావిద్ తదితరులు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

అట్టడుగు ప్రజల జీవనాన్ని అక్షరీకరించాలి

- సాహితీ ప్రక్రియలో కథ బలమైనది
- వర్తమాన రచయితలు వైవిధ్యభరిత సృజన చేయాలి
- 'సాక్షి' ఇంటర్వ్యూలో సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత వాడ్రేవు చినవీరభద్రుడు




కర్నూలు(కల్చరల్) : ప్రయోజనాత్మక సాహిత్యానికి, ప్రయోగాత్మక సృజనకు చిరునామాగా నిలిచిన ప్రముఖ కవి, రచయిత వాడ్రేవు చినవీరభద్రుడు తెలుగు సాహిత్య రంగంలో ఒక ప్రత్యేక ముద్రను కలిగి ఉన్నారు. నిర్వికల్ప సంగీతం అనే కవితా సంకలనంతో ప్రస్థానాన్ని ప్రారంభించారు. సాహితీ సంస్కారం అనే సాహిత్య విమర్శనా గ్రంథం వరకు ఆయన కొనసాగిస్తున్న సాహితీ సృజన తెలుగు పాఠకులపై చెరగని ముద్ర వేసింది. లోతైన అధ్యయనం, కూలంకషమైన విశ్లేషణ ఆయన ప్రత్యేకతలు. దివాళా తీసిన వ్యవసాయంతో వలసబాట పట్టిన రైతన్నల కడగండ్లను ఆయన కలం ద్వారా స్పృశించి పాఠకుల హృదయాలను కదలించాడు. ప్రశ్న భూమి పేరుతో ఆయన ప్రచురించిన కథా సంకలనం తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఒక విజేత ఆత్మకథ పేరుతో దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంపై ఆయన రాసిన పుస్తకం లక్షలాది పాఠకులకు స్ఫూర్తినిచ్చింది. ప్రస్తుతం ఈయన సెంటర్ ఫర్ ఇన్నోవేషన్స్ ఇన్ పబ్లిక్ సిస్టమ్ సంస్థకు సలహాదారుగా వ్యవహరిస్తున్నారు. తన గురువు, కర్నూలు జిల్లా తెలుగు రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు హీరాలాల్ ప్రథమ వర్ధంతి సందర్భంగా కర్నూలుకు వచ్చిన చినవీరభద్రుడు 'సాక్షి' ఇంటర్వ్యూలో చెప్పిన విశేషాలు...

ప్రశ్న : *మీరు ఇప్పటివరకు ఎన్ని గ్రంథాలను రచించారు?*

జవాబు : 31 పుస్తకాలను రచించి ప్రచురించా. 5 కవితా సంకలనాలు, 3 సాహిత్య విమర్శ సంకలనాలు, 15 అనువాద గ్రంథాలు, 4 విద్యారంగంపైన గ్రంథాలు రచించడం జరిగింది.

ప్రశ్న : *పాఠకులను కథ, కవిత్వంలో ఏది ఎక్కువగా ప్రభావితం చేస్తుంది?*

జవాబు : కథ పాఠకులను ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. కవిత్వం కేవలం కొంతమందిని మాత్రమే ఆకట్టుకుంటుంది. సాహితీ ప్రక్రియలో కథ చాలా బలమైనది.

ప్రశ్న : *మీకు కవిత్వంపై ఆసక్తి ఎలా కలిగింది? మీరు ప్రచురించిన కవితా సంకలనాలు ఏవీ?*

జవాబు : బాల్యం నుంచి నేను పుస్తకాలు ఎక్కువగా చదవడంతో కవిత్వంపై ఆసక్తి కలిగింది. శ్రీశ్రీ మహాప్రస్థానం, తిలక్ అమృతం కురిసిన రాత్రి మొదలుకొని ప్రతి ప్రసిద్ధ సాహిత్య గ్రంథాన్ని నేను అధ్యయనం చేశాను. హైస్కూల్ స్థాయి నుంచి మా గురువు హీరాలాల్ గారి స్ఫూర్తితో నేను కవిత్వం రాయడం ప్రారంభించాను. నిర్వికల్ప సంగీతం, ఒంటరి చేల మధ్య ఒకత్తె మా అమ్మ, పునర్యాణం, కోకిల ప్రవేశించే కాలం, నీటి రంగుల చిత్రం నేను ప్రచురించిన కవితా సంకలనాలు.

ప్రశ్న : *అబ్దుల్ కలాం జీవిత చరిత్రపై మీరు రాసిన పుస్తకం ఏది? అది రాయడానికి మీకు స్ఫూర్తి ?*

జవాబు : అబ్దుల్ కలాం ఒక సాధారణ జీవితాన్ని గడిపి ఆకాశమంత ఎత్తుకు ఎదిగిన అత్యున్నత మేధావి. ఆయనపై నేను రాసిన ఒక విజేత ఆత్మకథ పుస్తకం నాకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. 2009లో నేను సాహిత్య అకాడమీ అవార్డును పొందగలిగాను. అబ్దుల్ కలామ్ గారి ఇగ్నైటెడ్ మైండ్స్ గ్రంథాన్ని నా దేశ యువజనులారా అనే పేరుతో నేను అనువాదం చేశాను.

ప్రశ్న : *ప్రస్తుత కథకులు ఏ అంశాలను రాయాల్సిన అవసరముంది?*

జవాబు : ప్రస్తుత కథకులు చాలా మిస్ అవుతున్నారు. సమాజంలో జరుగుతున్న అనేకానేక సంఘటనల్లో నుంచి కేవలం సహస్రాంశం మాత్రమే కథకులు రాయగలుగుతున్నారు. ఇటీవల కాలంలో వస్తున్నటువంటి ఆధునిక మార్పులు, సమాజంపై దాని పరిణామాలను కథకులు తమ కథల్లో ఆసక్తికరంగా చిత్రీకరించాల్సిన అవసరముంది. ఉదాహరణకు గిరిజన జీవితం చాలా విస్తారమైనది, దానిమీద రావాల్సినన్ని పుస్తకాలు రాలేదు. సమాజంలో అట్టడుగు వర్గాల జీవన చిత్రాన్ని అక్షరీకరించాలి. వైవిధ్యభరితంగా సాహితీ సృజన చేయాల్సిన అవసరముంది.

ప్రశ్న : *కర్నూలుతో మీకున్న అనుబంధం?*

జవాబు : కర్నూలులో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిగా 1990లో పనిచేశాను. కర్నూలు జిల్లాలోని చాలా ప్రాంతాలతో నాకు ఆత్మీయ అనుబంధముంది. కర్నూలు వెంకాయపల్లె ఎల్లమ్మ చరిత్రను నేను ఎల్లమ్మ తల్లి పేరుతో కావ్యంగా రాశాను. కర్నూలులోనే నేను వివాహం చేసుకున్నాను.

'కట్టమంచి'పై కన్నెర్ర

- విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన కట్టమంచి రామలింగారెడ్డి స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
- బాధిత విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలి
- విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్



కలెక్టరేట్ ఎదుట కట్టమంచి స్కూల్ యాజమాన్యం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

కర్నూలు న్యూ సిటీ:

పదవ తరగతి విద్యార్థి ప్రీతిబాయ్ ఆత్మహత్యకు కారణమైన కట్టమంచి రామలింగారెడ్డి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు టీఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఆర్పీఎస్ఎఫ్, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఆ స్కూల్ యాజమాన్యం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఆర్.చంద్రప్ప, శివ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థిని ఆత్మహత్య చేసుకొని రెండు రోజులైన ఆ స్కూల్ యాజమాన్యాన్ని అరెస్టు చేయకపోవడం దారుణమన్నారు. తక్షణమే కట్టమంచి విద్యాసంస్థలను సీజ్ చేసి బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో విద్యార్థి సంఘాల నాయకులు ఆనంద్, అక్బర్, రామన్న, రామకృష్ణ, శ్రీనివాసులు, కారుమంచి శ్రీరాములు, భాస్కర్, రమణ, వి.రమణ నాయక్, రవీంద్ర నాయక్, గుండాల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి మృతిపై విచారణకు త్రిసభ్య కమిటీ

- కట్టమంచి యాజమాన్యంపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

కర్నూలు సిటీ: నగర శివారులోని కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థి ఎస్.ప్రీతిబాయ్ మృతిపై విచారణకు కలెక్టర్ సత్యనారాయణ త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కర్నూలు ఆర్డీఓ హుసేన్ సాహెబ్, జిల్లా విద్యాధికారి తాహెరా సుల్తానా, సోషల్ వెల్ఫేర్ డీడీ ప్రసాద్‌రావు ఉన్నారు. ఈ కమిటీ సభ్యులు నేడు స్కూల్‌కు వెళ్లి విచారించనున్నారు. ప్రీతిబాయ్ ఆత్మహత్యకు స్కూల్‌లో లైగింక వేధింపుల కారణమని విద్యార్థిని తల్లిదండ్రులతో పాటు, విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. విద్యార్థిని తండ్రి ఫిర్యాదు మేరకు కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ స్కూల్ అధినేత జనార్దన్‌రెడ్డి, ఆ విద్యా సంస్థల డైరెక్టర్లు హర్షవర్ధన్, దివాకర్‌రెడ్డిలపై తాలూకా పోలీసు స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదైంది.



ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులు

సీబీసీఐడీ విచారణ జరపాలి

కర్నూలు సిటీ: విద్యార్థి మృతిపై ప్రభుత్వం స్పందించి సీబీసీఐడీ విచారణ చేపట్టాలని ఏబీవీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సూర్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక శ్రీకృష్ణదేవరాయల సర్కిల్‌లో ఆ వి ద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆత్మహత్యకు కారణమైన కట్టమంచి స్కూల్‌ను సీజ్ చేయాలన్నారు. ధర్నాలో ఏబీవీపీ నాయకులు గణేష్, చంద్రశేఖర్, అక్షయ్, రాఘవ, విజయ్, భరత్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా కేడీసీసీబీ ఆన్‌లైన్ పరీక్ష

- దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 6375 మంది
- పరీక్షకు హాజరైన అభ్యర్థులు 5456 మంది

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లా సహకార బ్యాంకులో ఖాళీగా ఉన్న స్టాఫ్ అసిస్టెంటు పోస్టుల భర్తీకి నిర్వహించిన ఆన్‌లైన్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. కర్నూలు, నంద్యాల, తిరుపతి, గుంటూరు, చిత్తూరుల్లో ఈ పరీక్ష జరిగింది. మొత్తం 62 పోస్టులకు 6375 మంది దరఖాస్తు చేసుకోగా ఉదయం, మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షకు 5456 మంది(86 శాతం) అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్షను ముంబాయికి చెందిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ సంస్థ నిర్వహించింది. పరీక్షలో ఎలాంటి సాంకేతిక సమస్యలు ఉత్పన్నం కాకుండా టాటా కన్సల్టెన్సీ పకడ్బందీ చర్యలు తీసుకుంది. కర్నూలులోని పుల్లారెడ్డి, పుల్లయ్య, రవీంద్ర, కేవీ సుబ్బారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలతో పాటు ఐఓఎస్ డిజిటల్ ఇనిస్టిట్యూట్‌లో జరిగిన పరీక్షను జిల్లా సహకార కేంద్రబ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి రామాంజనేయులు తనిఖీ చేశారు. డీజీఎంలు ఉమామహేశ్వరరెడ్డి, సునీల్‌కుమార్, శివలీల తదితరులు పరీక్షను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కేడీసీసీబీ సీఈఓ రామాంజనేయులు మాట్లాడుతూ... స్టాఫ్ అసిస్టెంటు పోస్టుల భర్తీకి సంబంధించిన ఆన్‌లైన్ పరీక్ష పశాంతంగా జరిగిందని, ఎలాంటి సాంకేతిక సమస్యలు ఉత్పన్నం కాలేదని చెప్పారు.



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కేడీసీసీబీ సీఈఓ రామాంజనేయులు

చలో విజయవాడను జయప్రదం చేయండి

కర్నూలు(టౌన్) : మునిసిపల్ కాంట్రాక్ట్ కార్మికుల కడుపు కొట్టే జీఓ నంబర్ 279ను రద్దు చేయాలని ఈనెల 22న చేపడుతున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి అంజిబాబు ఆదివారం ప్రకటనలో పిలుపునిచ్చారు. తమ డిమాండ్‌పై ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు పీఆర్‌సీ అమలు చేయాలి

కర్నూలు(హాస్పిటల్): రాష్ట్రంలోని కాంట్రాక్టు ఉద్యోగులందరికీ 10వ పీఆర్‌సీ అమలు చేయాలని ఏపీ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, పార్ట్‌టైమ్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏవీ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం కర్నూలులో జరిగిన కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమావేశానికి జిల్లా జేఏసీ చైర్మన్ యాకోబు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా ఏవీ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రెగ్యులర్ ప్రాతిపదికన నియామకాలు నిలిచిపోవడంతో నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోయిందని చెప్పారు. దీంతో పీహెచ్‌డీ చదివిన వారు సైతం కాంట్రాక్టు ఉద్యోగులుగా తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని, తమ ఉద్యోగాలు ఎప్పటికైనా రెగ్యులర్ అవుతాయాన్న ఆశతో వారు జీవిస్తున్నారని చెప్పారు. వారికి 8వ, 9వ పీఆర్‌సీ మాదిరిగానే 10వ పీఆర్‌సీ అమలు చేసి జీతాలు పెంచాలని, ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 13, 14వ తేదీల్లో కర్నూలు నగరంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైమ్ ఫెడరేషన్ రాష్ట్ర 4వ మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీఎస్ రాధాకృష్ణ, ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ. గౌస్‌బాషా, ఎ. నాగరాజు, జిల్లా ఎస్ఎస్ఏ అధ్యక్షుడు ఎం. శ్రీనివాసులు, ఇందిర, వనజ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

పీఓపీఎస్‌పీ సామర్థ్యం రెట్టింపు

- 50 నుంచి 100కు పెరిగిన పాస్‌పోర్టుల ప్రాసెసింగ్

కర్నూలు (ఓల్డ్‌సిటీ): పాస్‌పోర్టుల ప్రాసెసింగ్‌లో కర్నూలు పోస్టాఫీస్ పాస్‌పోర్టు సేవా కేంద్రం (పీఓపీఎస్‌పీ) వేగం పెరిగింది. నాలుగు నెలల క్రితం రోజుకు 50 పాస్‌పోర్టుల ప్రాసెస్ సామర్థ్యంతో ప్రారంభమై నేడు 100 పాస్‌పోర్టులు చేసే స్థాయికి చేరింది. చదువుల కోసం , నైపుణ్య సాధన కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, హజ్ యాత్రికులు తదితరులు పాస్‌పోర్టుకు ఎక్కువగా దరఖాస్తు చేసుకుంటున్నారు. గతంలో వీరంతా పాస్‌పోర్టు కోసం హైదరాబాద్‌కు వెళ్లి కాలాన్ని, ధనాన్ని వృథా చేసుకునే వారు. వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న కర్నూలు ఎంపీ బుట్టా రేణుక కర్నూలులో పాస్‌పోర్టు సేవా కేంద్రం ఏర్పాటు చేయించారు. గత ఏప్రిల్ 5న ఆమె చేతుల మీదుగా ప్రారంభమైన ఈ కేంద్రం ఇప్పటి వరకు 6058 పాస్‌పోర్టులు జారీ చేసింది.



పాస్‌పోర్టు సేవా కేంద్రం

రోడ్డు ప్రమాదంలో టీడీపీ నేత దుర్మరణం

- డ్రైవర్‌కు తీవ్రగాయాలు
- మృతుడు కుమార్‌గౌడు ఆలూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌కు సోదరుడు

ఆదోని :

ఆలూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బి వీరభద్రగౌడు సోదరుడు, రాష్ట్ర జలవనరుల అపెక్స్ కమిటీ సభ్యుడు, ఎల్లెల్సీ ప్రాజెక్టు చైర్మన్ కుమార్‌గౌడు(48) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. పోలీసుల కథనం మేరకు.. కుమార్‌గౌడు ఆదివారం ఉదయం పని నిమిత్తం కర్ణాటకలోని షాపూర్‌లో ఉన్న తమ జిన్నింగ్ ఫ్యాక్టరీకి వెళ్లాడు. పని ముగించుకుని మధ్యాహ్నం స్కార్పియో(ఏపీ21ఎఎక్స్ 4455 నంబరు) వాహనంలో తిరుగుప్రయాణమయ్యాడు. పెద్ద తుంబళం సమీపంలోని కోసిగి క్రాస్ రోడ్డు మలుపు వద్దకు రాగానే వాహనం తప్పి బోల్తాపడింది. దీంతో కుమార్‌గౌడ్ అక్కడికక్కడే మృతిచెందారు. డ్రైవర్ రాజుకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు డ్రైవర్‌ను ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు కర్నూలు ఆసుపత్రికి రెఫర్ చేశారు. మృతుడికి భార్య రేవతి, ఇద్దరు కుమారులు మల్లికార్జున గౌడు, మంజునాథ్‌గౌడు ఉన్నారు.





మృతిచెందిన కుమార్‌గౌడు

అతివేగమే ప్రమాదానికి కారణమా?

ముందు వెళుతున్న ఓ వాహనాన్ని ఓవర్ టేక్ చేసే క్రమంలో వాహనం అదుపు తప్పి బోల్తాపడినట్లు భావిస్తున్నారు. డ్రైవర్ స్పృహలో లేకపోవడంతో ప్రమాదానికి గల కారణాలు ఖచ్చితంగా తెలియడం లేదు. సమాచారం తెలియగానే పెద్దతుంబళం ఎస్‌ఐ హుసేన్‌బాషా, సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లారు. కారులో ఇరుక్కున్న డ్రైవరును బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. అయితే కారులో మరో వ్యక్తి ఉన్నట్లు పొలంలో ఉన్న ఓ వ్యక్తి చెప్పడంతో తిరగబడిన వాహనాన్ని పైకి లేపారు. అచేతనంగా ఉన్న కుమార్‌గౌడును బయటకు తీశారు. అయితే అప్పటికే ఆయన మృతి చెందారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని పట్టణంలోని పోస్టల్‌కాలనీలో ఉన్న ఆయన నివాసానికి తరలించారు. మృతుడి భార్య రేవతి, సోదరుడు వీరభద్రగౌడ్, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఆదోని టీడీపీ నేత ఉమాపతినాయుడు, ఆలూరు నాయకులు, కార్యకర్తలు, వీరశైవ ప్రముఖులు పెద్ద ఎత్తున తరలివచ్చి నివాళులర్పించారు. సోమవారం అంతిమ సంస్కారాలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.



బోల్తా పడిన వాహనం



తీవ్ర గాయాల పాలైన డ్రైవరు రాజు

లారీ కింద పడి యువకుడి మృతి

మాధవరం(మంత్రాలయం రూరల్) : లారీ కిందపడి యువకుడు మృతి చెందిన సంఘటన మాధవరంలో చోటు చేసుకుంది. మాధవరం ఎస్‌ఐ రాజారెడ్డి వివరాల మేరకు.. కల్లుదేవకుంటకు చెందిన దేవేంద్ర కుమారుడు హనుమంతు (29) శనివారం సొంతపనిపై మాధవరం వచ్చాడు. పని ముగించుకుని స్వగ్రామానికి వెళ్లేందుకు అర్ధరాత్రి దాటిన తరువాత మాధవరంలో రోడ్డు దాటేందుకు ప్రయత్నించాడు. ఈక్రమంలో రాయాచూర్ వైపు నుంచి వస్తున్న లారీ కిందపడ్డాడు. తీవ్ర గాయాలు కావడంతో అక్కడిక్కడే మరణించాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

బైక్ అదుపు తప్పి..

శిరివెళ్ల : యర్రగుంట్ల కృష్ణమందిరం మలుపు వద్ద 18వ జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందారు. ఎస్‌ఐ సుధాకరరెడ్డి వివరాల మేరకు.. అయ్యలూరుమెట్టకు చెందిన వీ. భాస్కర్, రామాంజనేయులు వ్యక్తిగత పనులపై ఆళ్లగడ్డకు బైక్‌పై వెళ్లి తిరుగుముఖం పట్టారు. కృష్ణమందిరం మలుపు వద్దకు రాగానే బైక్ అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొనింది. దీంతో వెనుక కూర్చున్న భాస్కర్ (53) కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన మరో వ్యక్తిని నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా కూలి పనిచేసుకుంటు జీవనం సాగిస్తున్న భాస్కర్‌కు ఇద్దరు పిల్లలున్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.



మృతి చెందిన భాస్కర్

అనాథ మృతి

డోన్ టౌన్ : పట్టణంలోని రాజా కాంప్లెక్స్ పక్క వీధిలోని మొలల ఆసుపత్రి వద్ద ఆదివారం ఉదయం పోలీసులు గోపాల్(60) అనే వ్యక్తి మృతదేహాన్ని కనుగొన్నారు. గోపాల్ పదేళ్ల నుంచి పట్టణంలోని వివిధ హోటళ్లలో పనిచేస్తుండేవాడు. కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని, పరిస్థితి విషమించడంతో మృతి చెంది ఉంటాడని స్థానికులు చెబుతున్నారు. మృతుడి వివరాలు తెలియకపోవడంతో అంత్యక్రియలు నిర్వహించేందుకు మృతదేహాన్ని మున్సిపల్ సిబ్బందికి అప్పగించినట్లు ఏఎస్‌ఐ గౌస్ తెలిపారు.



గోపాల్ మృతదేహం

గుండెపోటుతో జెడ్పీటీసీ సభ్యుడి మృతి

గడివేముల : గడివేముల జెడ్పీటీసీ సభ్యుడు బాలరాజు (55) ఆదివారం రాత్రి గుండెపోటుతో మరణించాడు. మండలంలోని దుర్వేశి గ్రామానికి చెందిన బాలరాజుకు ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు నంద్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే మృతిచెందినట్లు డాక్టరర్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని దుర్వేశి గ్రామానికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు సంతానం.

అనుమానంతో భార్యను కడతేర్చిన భర్త

జక్కసానికుంట్ల (ప్యాపిలి) : మండలంలోని జక్కసానికుంట్లలో అనుమానంతో భార్యను కట్టుకున్న భర్తే కడతేర్చిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన పుల్లన్నకు అదే గ్రామానికి చెందిన చిన్న నాగులు(40)తో 20 ఏళ్ల క్రితం వివాహమైంది. పుల్లన్నకు భార్య ప్రవర్తనపై అనుమానం ఉండేది. దీంతో వారు తరచూ ఘర్షణ పడుతుండేవారు. ఆదివారం రాత్రి కూడా భార్యాభర్తలు ఇదే విషయంపై గొడవ పడ్డారు. ఈ క్రమంలో పుల్లన్న ఇంట్లో ఉన్న రోకలితో భార్యతలపై బలంగా కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. వారికి సంతానం లేదు. గ్రామస్తుల సమాచారం మేరకు ఎస్‌ఐ తిమ్మయ్య సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

రూ.3 లక్షల నగదు పట్టివేత



నగదును పోలీసులకు అప్పగిస్తున్న స్క్వాడ్

నూనెపల్లె : నంద్యాల పట్టణ శివారులోని అయ్యలూరుమెట్ట చెక్‌పోస్ట్ వద్ద రూ. 3 లక్షలు పట్టుకున్నట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం సభ్యుడు రాజారఘువర్మ తెలిపారు. ఆదివారం అర్ధరాత్రి చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు చేస్తుండగా సుబ్బరావు అనే వ్యక్తి వద్ద రూ.3 లక్షలు నగదు లభించిందన్నారు. నెల్లూరు నుంచి ఎర్రవల్లికి తరలిస్తున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదును పోలీసులకు అప్పగించారు.

రైల్వేస్టేషన్ పరిశుభ్రత అందరి బాధ్యత

కర్నూలు (రాజ్‌విహార్): రైల్వే స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని దక్షిణ మధ్య రైల్వే ఆర్‌పీఎఫ్ సీనియర్ కమాండెంట్ కె. సెంథిల్ అన్నారు. ఆదివారం స్థానిక సిటీ రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రతలో ప్రయాణికులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ రైల్, స్వచ్ఛ స్టేషన్ దక్షిణ మధ్య రైల్వే లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఎం. సాంబశివరావు, రైల్వే డాక్టర్ రహమాన్ సిద్దిక్, సీఐ మాన్లీ కనవ్, ఎస్‌ఐ ఎన్‌ఎం సంజీవరావు, పోలీసులు పాల్గొన్నారు.

కలసిమెలసి జీవించాలి

మహిళా డీఎస్పీ

కర్నూలు (టౌన్) : చిన్నపాటి విషయాలను పెద్దవిగా అశాంతిని పెంచుకోవద్దని, భార్యభర్తలు కలసి మెలసి జీవించాలని మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ యం వెంకటాద్రి సూచించారు. ఆదివారం స్థానిక మహిళా పోలీస్‌స్టేషన్‌లో పలు జంటలకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈనెల 13 నుంచి 20 వరకు 27 జంటలు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించాయి. ఇందులో 12 జంటలతో చర్చించగా వారు కలిసి మెలిసి జీవితాన్ని కొనసాగించేందుకు అంగీకరించారు. మరో 15 జంటలకు వచ్చే వారానికి కౌన్సెలింగ్ వాయిదా వేశారు. ఫ్యామిలీ కౌన్సిలింగ్ సభ్యులు న్యాయవాది ఇందుమతి, డాక్టర్ పాపయ్యగుప్త, యస్.ఐ చంద్ర పాల్గొన్నారు.

వసతిగృహంలో జారిపడి విద్యార్థికి గాయాలు





ఆసుపత్రిలో సిబ్బంది లేక ప్రథమ చికత్సచేస్తున్న విద్యార్థులు(ఇన్‌సెట్‌లో) విద్యార్థి తలకు గాయమైన దృశ్యం

సంజామల : మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతిగృహంలో ఆదివారం రాత్రి విద్యార్థి కాలుజారి కిందపడడంతో తలకు రక్త గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. భోజనం సమయంలో ప్లేటు కడుక్కునేందుకు వెళ్లిన విద్యార్థి ప్రసాద్(బనగానపల్లె మండలం వెంకటాపురం) కాలుజారి కింద పడిపోయాడు. తలకు బలమైన గాయం కావడంతో వార్డెన్ మునిస్వామి స్థానిక ప్రభుత్వాస్పపత్రికి తరలించాడు. అయితే ప్రభుత్వాస్పత్రిలో వాచ్‌మన్ మద్దయ్య తప్ప ఎవరూ లేకపోవడంతో విద్యార్థులే ఫస్ట్ ఎయిడ్ చేశారు. అనంతరం ఆర్‌ఎంపీ వద్ద వైద్యం చేయించారు. ప్రభుత్వాస్పత్రిలో సిబ్బంది అందుబాటులో లేకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

విద్యుదాఘాతంతో బిహార్‌వాసి మృతి


కల్లూరు : విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం నగర శివారులోని వెంగన్నబావి వద్ద చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల వివరాల మేరకు.. బిహార్ రాష్ట్రం చెప్రాతరం జిల్లా ఆర్వా గ్రామానికి చెందిన నాగేంద్రప్రసాద్ (49) తన కుమారుడు రోహిత్‌కుమార్‌తోపాటు మరో ఐదుగురితో కలిసి గుత్తి రోడ్డు పెట్రోల్ బంకు సమీపంలో జరుగుతున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనుల కోసం వచ్చాడు. నగర శివారులోని వెంగన్నబావి విజయవనంలో ఒక గుడిసె వేసుకుని నివశిస్తున్నారు. విజయవనంలో ఎండిపోయిన ఒక చెట్టు కొమ్మలను తాళ్లు వేసి విరగ్గొట్టేందుకు ప్రయత్నించాడు. ఈక్రమంలో సమీపంలోని విద్యుత్ తీగలు నాగేంద్ర ప్రసాద్‌ను తాకాయి. విద్యుదాఘాతంతో అక్కడే కుప్పకూలాడు. కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు, ఒక కూతురు సంతానం. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తాలుకా అర్బన్ సీఐ మహేశ్వరరెడ్డి తెలిపారు.



మృతి చెందిన నాగేంద్రప్రసాద్

కర్నూలు | సోమవారం | ఆగస్టు | 21 | 2017
సాక్షి

శిలాఫలకం నవ్వుతోంది..!


ఓర్వకల్లు మండలం పూడిచర్ల వద్ద ఇండస్ట్రియల్ హబ్‌కు శంకుస్థాపన చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు (ఫైల్)

- నిరుద్యోగ యువతను మోసగించిన చంద్రబాబు
- ఏడాదిలో 18,650 మందికి ఉద్యోగాలని ప్రకటన
- మూడేళ్లయినా ఆ ఊసే లేదు
- ప్రభుత్వ తీరుపై యువత ఆగ్రహం

పరిశ్రమలకు భూ కేటాయింపు వివరాలు

పరిశ్రమ పేరు	యూనిట్	పెట్టుబడి	భూమి	ఉపాధి
జైన్ ఇరిగేషన్	ఫుడ్ పార్క్	365	623	13,550
గుజరాత్ అంబుజా	మెయిజ్ ప్రాసెసింగ్	260	100	500
ఎంపీఎల్	మైన్ ప్రాసెసింగ్	1,000	100	2,000
జైరాజ్ స్టీల్స్	టీఎంటీ బార్ల తయారీ	3,000	700	1,200
వెల్స్‌పన్	సోలార్ ప్లాంటు, మాడ్యూల్స్ తయారీ	1,520	700	1400
మొత్తం	--	6,145	2,223	18,650

(పెట్టుబడి రూ. కోట్లలో- భూమి కేటాయింపు ఎకరాల్లో)

కర్నూలు సిటీ:

- రాయలసీమ ముఖద్వారమైన కర్నూలు జిల్లాలో మొదటి విడతలో రూ.6,145 కోట్లతోను, రెండో విడతలో రూ.8,115 కోట్లతో పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. ఏడాదిలోపు ఐదు పరిశ్రమలు ఏర్పాటు చేసి.. ప్రత్యక్షంగా 18,650 మందికి, పరోక్షంగా 14,900 మందికి ఉద్యోగాలు ఇస్తాం. పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే యువత కోసం ఇంక్యుబేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. స్టార్టప్ ఐడియాలకు ప్రభుత్వం ఏటా రూ. 200 కోట్ల బడ్జెట్ కేటాయిస్తుంది.

– 2015 ఆగస్టు 17వ తేదీన ఓర్వకల్లు మండలం పూడిచర్ల దగ్గర ఇండస్ట్రియల్ హబ్‌కు శంకుస్థాపన చేసిన సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ఇది.

- మూడేళ్లయినా ఇప్పటి వరకు పరిశ్రమల స్థాపన ఊసే లేదు..జిల్లాలోని నిరుద్యోగుల ఆశలు అడియాసలయ్యాయి. సీఎం చంద్రబాబు నాయుడి ప్రకటన శిలాఫలకానికే పరిమితమైంది.

ఏ ప్రాంత అభివృద్ధి అయినా అక్కడ ఉండే వనరుల సద్వినియోగంపైనే ఆధారపడి ఉంటుంది. మానవ వనరులను వినియోగించుకోలేని ప్రాంతాల్లో ప్రగతి అంతంతమాత్రమే అని చెప్పవచ్చు. కర్నూలు జల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. జిల్లాలో 1.80 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. వీరిలో 90,360 మంది సాధారణ డిగ్రీలు, 90,000 మంది ప్రొఫెషనల్ డిగ్రీలు చేశారు. ప్రతి సంవత్సరం దాదాపు 20 వేల మంది కొత్తగా డిగ్రీ పట్టాలు తీసుకుంటున్నారు. వీరందరికీ ప్రభుత్వం సరైన ఉపాధి అవకాశాలు కల్పించడం లేదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం లేక యువత మానసికంగా కుంగిపోతోంది.

ఎన్నికల సమయంలో ఏం చెప్పారంటే..

జాబు రావాలంటే బాబు రావాలని 2014 ఎన్నికల సమయంలో టీడీపీ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. ఉద్యోగం ఇవ్వలేని పక్షంలో నిరుద్యోగ భృతి ఇస్తామని నమ్మించారు. అధికారంలోకి వచ్చాక కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారు. డ్వామాలో 530 మంది మంది ఫీల్డ్ అసిస్టెంట్లను, హౌసింగ్ కార్పొరేషన్‌లో 230 మంది వర్క్ ఇన్‌స్పెక్టర్లను, సర్వశిక్ష అభియాన్‌లో 55 మందిని, ఇతర శాఖల్లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది 150 మందిని తొలగించారు.

హడావుడిగా భూముల కేటాయింపు...

పరిశ్రమలకు భూముల కేటాయింపులో ఉన్న శ్రద్ధ..వాటి ఏర్పాటులో ప్రభుత్వానికి ఉండడం లేదన్న విమర్శ ఉంది. ఇండస్ట్రియల్ హబ్ పేరుతో 5 కంపెనీలకు 2,223 ఎకరాల భూమిని కేటాయించారు. వీటితోపాటు శాతవాహన ఇస్పాత్ కంపెనీకి వెయ్యి ఎకరాలు, గార్మెంట్స్ తయారీగానూ టెక్స్‌పోర్ట్ కంపెనీకి 20 ఎకరాలు, సీమ స్పిన్‌టెక్స్‌కు 200 ఎకరాలు, ఆల్ ఇండియా ఇన్‌ఫ్రా ఫర్నిచర్ అసోసియేషన్‌కు 1400 ఎకరాలు కేటాయించారు. అయితే ఎక్కడా పరిశ్రమలు ఏర్పాటు కాలేదు.

నిరుద్యోగులను నిలువునా ముంచారు

నిరుద్యోగులకు జాబ్ రావాలంటే బాబు రావాలంటూ 2014 ఎన్నికల సమయంలో ప్రచారం చేశారు. బాబు అయితే వచ్చారు కానీ నిరుద్యోగులకు మాత్రం ఉద్యోగాలు రాలేదు. తప్పుడు హామీలు ఇచ్చి నిరుద్యోగులను నిలువునా ముంచారు. ఇండస్ట్రియల్ హబ్‌తో కొంత మందికైనా ఉద్యోగాలు వస్తాయని అనుకుంటే అవి శంకుస్థాపనకే పరిమితమయ్యాయి.

– రామకృష్ణ, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు

పరిశ్రమల ఊసేది..

ప్రభుత్వ ఉద్యోగాలు ఎలా ఇవ్వలేదు..ప్రైవేట్ రంగంలోనైనా ఉపాధి దొరుకుతుందనుకుంటే అదీ కలగానే మారింది. ఓర్వకల్లు మండలంలోని పూడిచర్ల దగ్గర ఇండస్ట్రియల్ హబ్‌కు 2015 ఆగస్టు 17న.. సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. మూడేళ్లయినా.. ఇప్పటి వరకు పరిశ్రమల ఊసేలేదు. చంద్రబాబు ఇచ్చిన హామీలకు దిక్కేలేదు. ఎంతో హడావిడిగా ప్రారంభించిన శిలాఫలకం నవ్వుతూ కనిపిస్తోంది!

గుణపాఠం చెప్పాలి

ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వ విఫలమైంది. చాలా మంది నిరుద్యోగులు.. ఉన్నత చదువులు చదివి ఉపాధి అవకాశాలు లేకపోవడంతో ఖాళీగా ఉండాల్సిన పరిస్థితులు వచ్చాయి. తప్పుడు హామీల ఇచ్చిన వారికి గుణపాఠం చెప్పాలి.

– కారుమంచి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

వృద్ధురాలిపై టీడీపీ దౌర్జన్యం

- ఫ్యాన్ గుర్తుకు ఓటు ఎలా వేస్తావంటూ దాడి
- వైఎస్సార్ నగర్‌లో గాయపడిన వృద్ధురాలు
- బాధితురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే గౌరు చరిత

నంద్యాల: ఆ అవ్వకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అంటే విపరీతమైన అభిమానం. ఆ కుటుంబంపై అభిమానంతో నంద్యాల ఉప ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీకి ఓటు వేయాలని నిర్ణయించుకుంది. గత కొద్ది రోజులుగా ఆ అవ్వ తాను ఓటు వేయాలనే నిర్ణయించుకోవడమే కాకుండా కాలనీలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తోంది. ఇప్పుడు శిల్పా మోహన్‌రెడ్డి గెలిస్తే వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్ సీఎం అవుతారని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తోంది. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ మద్దతు దారుడు స్థానిక డీలర్ ఆ అవ్వకు ఈ నెల కోటా రేషన్ నిలిపి వేయడంతో నిలదీసింది. దీంతో డీలర్ అవ్వపై దాడి చేశాడు. ఈ ఘటన నంద్యాలలోని వైఎస్సార్ నగర్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే రేణుకమ్మ అనే వృద్ధురాలు, వారి కుటుంబం కొన్ని సంవత్సరాలుగా వైఎస్ఆర్ నగర్‌లో నివాసం ఉంటోంది. వీరికి శిల్పా మోహన్‌రెడ్డి ఇంటి స్థలం ఇచ్చి వైఎస్ఆర్ హయాంలో పక్కా గృహం నిర్మించారు. ఈ వృద్ధురాలికి, కుటుంబ సభ్యులకు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అంటే విపరీతమైన అభిమానం. ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేస్తామని చెబుతున్నారు. దీంతో టీడీపీ మద్దతుదారుడైన స్థానిక డీలర్ శోభన్‌బాబు.. ఈ అవ్వకు రేషన్ సరుకులు ఇవ్వలేదు. బియ్యం ఇవ్వలేదని అవ్వ గట్టిగా నిలదీయడంతో నీవు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే ఎలా ఇస్తామంటూ అవ్వపై దాడి చేశాడు. అంతటితో ఆగకుండా అవ్వను పక్కకు తోయడంతో కిందపడి ఆమెకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు ఈ సంఘటనను తీవ్రంగా పరిగణించారు. ఎవరి ఓటు వారిఇష్టం.. ప్రభుత్వం ఇచ్చే బియ్యంపై డీలర్ పెత్తనమేంటని ఈ మధ్య టీడీపీ నాయకుల దౌర్జాన్యాలు ఎక్కువయ్యాయని ఇలాంటి వారిని ఊరికే వదలవద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు.


వృద్ధురాలిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత

ఓటర్లు భయపడ వద్దు: గౌరుచరిత

టీడీపీ మద్దతుదారుడు శోభన్‌బాబు అవ్వపై దాడి చేసిన విషయం తెలుసుకున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత హుటాహుటినా సంఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలిని పరామర్శించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ నాయకుల దౌర్జన్యాలకు భయపడవద్దని, అండగా వైఎస్ఆర్‌సీపీ ఉంటుందన్నారు. ఉప ఎన్నికల్లో టీడీపీ నాయకులు అన్ని అడ్డదారులు తొక్కి గెలవాలని చూస్తున్నారన్నారు. వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నంద్యాలలో చేస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణచూసి ఓర్వలేక టీడీపీ నాయకులు ఇలాంటి చౌకబారు చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు ఎన్ని గిమ్మిక్కులు చేసినా నంద్యాల ఉప ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

ప్రలోభం.. బాబు నైజం

– నగరి ఎమ్మెల్యే ఆర్కే రోజా


కాంతినగర్‌లో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే రోజా

నంద్యాలరూరల్: ప్రలోభాలతో ఓట్లు దండుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నైజమని వైఎస్సార్‌సీపీ నగరి ఎమ్మెల్యే ఆర్కే రోజా అన్నారు. ఆదివారం..అయ్యలూరు, ఊడుమాల్పురం, క్రాంతినగర్‌లో వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డిని గెలిపించాలని ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నంద్యాలలో సీఎం చంద్రబాబు రెండు రోజులు ఉండి కుల, మత సభలు పెట్టి భవిష్యత్తులో మీకు అవి చేస్తాం.. ఇవి చేస్తాం హామీ ఇచ్చారన్నారు. చెప్పినవి చేయకుండా మరిచి పోవడం అతనికి అలవాటేనన్నారు. భూమాకు గుండెపోటు రావటానికి చంద్రబాబు వేధింపులే కారణమని, నంద్యాల నియోజకవర్గ ప్రజలను ఓటు అడిగే హక్కు అతనికి లేదన్నారు. అవినీతి సొమ్ముతో ఓట్లను కొనుగోలు చేస్తున్న టీడీపీకి ఓటర్లు బుద్ధి చెప్పాలన్నారు. అభివృద్ధి కోరుతూ మూడేళ్లుగా చంద్రబాబు చుట్టూ తిరిగినా స్పందించలేదని.. ఉప ఎన్నికలో లబ్ధి పొందేందుకు ఇప్పుడు హడావుడి చేస్తున్నారన్నారు. శిల్పా సేవా సమితి ద్వారా శిల్పా మోహన్ రెడ్డి ఎన్నో అభివృద్ధి పనులు సొంత నిధులతో చేపట్టారని గుర్తు చేశారు. పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్న శిల్పామోహన్‌రెడ్డి అందరివాడని, ఆదరించాలని కోరారు. వైఎస్సార్ పాలన స్వర్ణయుగాన్ని తలపించిందని, బాబు పాలనలో కరువు కాటకాలేనని, తేడా గమనించి వైఎస్సార్‌సీపీకి విజయం అందించాలన్నారు. ప్రచారంలో పార్టీ సీఈసీ మెంబర్ మలికిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకురాలు డాక్టర్ శశికళరెడ్డి, మదనపల్లె నాయకులు రవిచంద్రారెడ్డి, అయ్యలూరు నాయకులు బసవేశ్వరరెడ్డి, షఫీ, ఎంపీటీసీ సభ్యుడు రసీద్, రవికుమార్‌రెడ్డి, అట్ల శివరామిరెడ్డి, ఊడుమాల్పురం నాయకులు గడ్డం భాస్కరరెడ్డి, తిక్కారెడ్డి, మనోహర్, క్రాంతినగర్ నాయకులు శంకర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, శ్రీనివాసులు యాదవ్, అల్లూరయ్య యాదవ్, సతీష్‌కుమార్‌రెడ్డి, చలమయ్య, నర్సయ్య, కాశిరెడ్డి, సుభాన్, తదితరులు పాల్గొన్నారు.


ప్రియాంక నగర్‌లో జననేతకు దిష్టితీస్తున్న మహిళలు


ప్రతిపక్షనేతతో మాట్లాడుతున్న ఎస్సార్‌బీసీ కాలనీవాసులు


నందమూరి నగర్‌లో జననేతకు సన్మానం


సంజీవ నగర్‌లో సిస్టర్ల ఆశీర్వచనం


సంఘమిత్ర ప్రాంతంలో వైఎస్ జగన్ రోడ్‌షో


నంద్యాల పట్టణం వైఎస్సార్ నగర్ రోడ్‌షోకు హాజరైన జనసందోహంలో ఓ భాగం (ఇన్‌సెట్) అభివాదం చేస్తున్న వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

ఆత్మీయ పరవళ్లు..

జోరు వానలో పొంగిపొర్లిన అభిమానం.. ఉరకలేసిన ఉత్సాహం.. ఉప్పొంగిన ఉత్తేజం..వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రోడ్‌షోకు ఆదివారం 12వ రోజు వెల్లువలా కదిలివచ్చిన జనం. అడుగడుగునా హారతులు ఇస్తూ.. దిష్టితీస్తూ.. పూలు చల్లుతూ జననేతకు ఘన స్వాగతం.. వీధివీధినా ఆత్మీయ పరవళ్లు. చిన్నారులను దీవిస్తూ.. వృద్ధులకు భరోసానిస్తూ.. యువకులతో కరచాలనం చేస్తూ జననేత ప్రచారాన్ని కొనసాగించారు. గడప గడపకూ వెళ్లి.. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ మదిమదిలో ఆనందాన్ని నింపారు. నంద్యాల ఉప ఎన్నికలో ధర్మం వైపు నిలబడి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

- నంద్యాల




అభిమాన నేతకు మిఠాయి తినిపిస్తున్న ముస్లిం


ముస్లిం మత పెద్దతో ప్రతిపక్ష నేత, చిత్రంలో పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి


సంజీవనగర్‌లో అభిమాన నేతకు పూల వర్షం..


కరచాలనం కోసం ఎగబడుతున్న యువత


రాణిమహారాణి థియేటర్ సమీపంలో అభివాదం చేస్తున్న వైఎస్ జగన్



వర్షంలో తడుస్తూ జననేత కోసం ఎదురు చూపు

మల్చింగ్ సాగు లాభదాయకం

పాడి-పంట

- షేడ్‌నెట్‌లో పెంచిన మొక్కలే మేలు
- పశువుల ఎరువుతో లాభాలు
- డ్రిప్‌తో నీరు ఆదా
- వర్షాభావ పరిస్థితుల్లో జాగ్రత్తలు అవసరం
- ఉద్యాన శాఖ ఏడీ సూచనలు

ప్లాస్టిక్ ట్రేలో పెరిగిన క్యాప్సికం మొక్కలు



కర్నూలు (అగ్రికల్చర్) :

జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు కూరగాయల సాగులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యాన శాఖ కర్నూలు -1 సహాయ సంచాలకులు రఘునాథరెడ్డి సూచించారు. ఉష్ణోగ్రతలు, గాలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో భూమిలోని తేమ త్వరగా ఆరకుండా తగిన చర్యలతో పాటు పలు సూచనలు చేశారు. ఆయన మాటల్లోనే..

- కూరగాయల సాగు చేసే రైతులు షేడ్‌నెట్‌ల్లోని ప్లాస్టిక్ ట్రేల్లో పెంచిన నారుని నాటుకోవాలి. ఇందులో పెంచిన మొక్కలు ధృడంగా ఉండడమే గాక నీటి ఎద్దడి, బెట్టను తట్టుకుంటాయి. ఈ మొక్కలను ప్రోట్‌ట్రే మొక్కలుగా వ్యవహరిస్తారు.
- కూరగాయల సాగులో విధిగా మల్చింగ్ పద్ధతులు పాటించాలి. భూమిపైన ప్లాస్టిక్ షీట్ తగిన విస్తీర్ణంలో వేయడంతో భూమిలోని తేమ త్వరగా ఆరదు. ప్లాస్టిక్ షీట్ ఉన్నందున కలుపు మొక్కలు రావు. మల్చింగ్ వల్ల నీరు పొదుపు అవుతుంది. మొక్కలు నీటి ఎద్దడిని తట్టుకుంటాయి.
- రసాయన ఎరువులకు బదులు పశువుల ఎరువును వినియోగించాలి. రసాయన ఎరువులు వాడితే వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు పంటలు బెట్టను తట్టుకోలేవు. పశువుల ఎరువు వాడటం వల్ల భూమికి నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుంది. భూమి గుల్లబారుతుంది.
- పొటాషియం, కాల్షియం ధాతువులను పంట మీద పిచికారి చేస్తే కూరగాయల పంటలు బెట్టను ఎక్కువ రోజులు తట్టుకుంటాయి.
- వర్షాభావ పరిస్థితుల్లో డ్రిప్‌ను వినియోగించుకోవడం అత్యవసరం. అది కూడా జంటసాళ్ల పద్ధతి పాటించాలి. ఇప్పటి వరకు ప్రతి సాలుకు డ్రిప్ పైపుల ద్వారా నీరు ఇస్తున్నారు. వర్షాభావం నేపథ్యంలో రెండు సాళ్లకు ఒకవైపు ద్వారా నీరు ఇవ్వవచ్చు. దీంతో నీరు ఆదా అవుతుంది.
- టమాటా, క్యాప్సికం, బీన్స్‌లను షేడ్‌నెట్‌లలోనే సాగు చేయాలి. దీంతో పంటలు అధిక ఉష్ణోగ్రతలకు గురికాకుండా ఉంటాయి.
- గాలి తీవ్రత కూరగాయల పంటపై పడకుండా హద్దు పంటగా కూరగాయల పంట చుట్టూ మొక్కజొన్న, జొన్న పంటలు సాగు చేసుకోవాలి.
- చిన్న కూరగాయల మొక్కలు ఎండ, గాలికి దెబ్బతినకుండా ఉండేందుకు షేడ్‌లను ఉపయోగించి నీడ కల్పించాలి.
- భూమిలో తగిన తేమ లేనప్పుడు ఎరువులు వాడరాదు. వర్షాభావ పరిస్థితుల్లో ఈ జాగ్రత్తలు పాటిస్తే కూరగాయల పంటలను కాపాడుకోవచ్చు. మల్చింగ్, షేడ్ నెట్‌లు, పాలీ హౌస్, శాశ్విత పందిళ్ల తదితర వాటికి ఉద్యాన శాఖ సబ్సిడీ ఇస్తోంది. వివరాలకు 7995086793 నంబర్‌ను సంప్రదించవచ్చు.



మల్చింగ్ పద్ధతిలో సాగైన మిరప

రాఘవేంద్రస్వామికి ప్రత్యేక పూజలు



హోమం చేస్తున్న దృశ్యం

కర్నూలు(న్యూసిటీ) : పెద్దమార్కెట్ సమీపంలోని మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో స్వామి బృందావనానికి వేద పండితుల క్షీరాభిషేకంచేసి పట్టువస్త్రాలు తులసి దళాలతో అలంకరించారు. శ్రావణమాసం బహుళ పుష్యమిని పురస్కారించుకొని స్వామివారికి అష్టోత్తర శతనామావళి, లక్ష్మీదేవికి కుంకుమార్చనలు, హోమాలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాలను కట్టడి చేయాలి



మాట్లాడుతున్న ఏపీ ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణారెడ్డి

కర్నూలు సిటీ: విద్యార్థి సంఘాల నాయకులు అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని, తక్షణమే వారి చర్యలను కట్టడి చేయాలని ఏపీ ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక మాంటిస్సోరి స్కూల్‌లో ఏర్పాటు చేసిన ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాల అసోసియేషన్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రీతిబాయ్ మృతికి సంతాపం ప్రకటించి , వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలిపారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి మృతి చెందడం అందరికి బాధాకరమేనని, విద్యార్థులు అనేక సమస్యలతో ఆత్మస్థైర్యాన్ని కోల్పోయి ఇలాంటి అఘాత్యాలకు పాల్పడుతున్నారని, విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. సంఘటన గురించి తెలుసుకునేందుకు హాస్పటల్‌కు వచ్చిన అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై విద్యార్థి సంఘాల నాయకులు దాడిచేసి గాయపరిచారన్నారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ దాడికి నిరసనగా నేడు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు స్కూళ్ల బంద్‌ను పాటిస్తున్నామని, 24వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల బంద్ చేపడతామని చెప్పారు. మాంటిస్సోరి స్కూల్ నుంచి ర్యాలీగా వచ్చి 3వ పట్టణ పోలీసు స్టేషన్‌లో విద్యార్థి సంఘాల నాయకులపై ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు జి.పుల్లయ్య, రామచంద్రారెడ్డి, పుల్లారెడ్డి, మనోహర్‌రెడ్డి, లీలారెడ్డి, రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాధనం దుర్వినియోగం

- ఘనంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలు



మాట్లాడుతున్న వెంకటసుబ్బయ్య

డోన్ టౌన్ : విదేశీ పెట్టుబడుల పేరుతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నాయకులు దేశాలు పర్యటన పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం తప్ప వారి పర్యటనల వల్ల ప్రజలకు ఒరిగేందేమి లేదని భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట సుబ్బయ్య విమర్శించారు. స్థానిక లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన కార్మిక సంఘం జిల్లా మహసభలకు చిన్నరహిమాన్ అధ్యక్షత వహించారు.

వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ సీఎం చంద్రబాబు కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంక్షేమ బోర్డు నిధులను దారిమళ్లించి కార్మికులకు అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూతపడిన పరిశ్రమల్లో ఒక్కదాన్నైనా తెరిపించరా అని నిలదీశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ బాబు వచ్చినా జాబు రాలేదని ఎద్దేవ చేశారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు కార్మికులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద జెండాను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మనోహర మాణిక్యం, అధ్యక్షులు సుంకయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్, అంగన్‌వాడీ వర్కర్స్ రాష్ట్ర కార్యదర్శి లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

చేనేత,హస్తకళల ప్రదర్శన ప్రారంభం



చీరను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత

కర్నూలు (టౌన్) : నగరంలోని సి.క్యాంపు సర్కిల్‌లోని టీటీడీ కళ్యాణ మండపంలో ఆదివారం స్వదేశీ హ్యాండీ క్రాఫ్ట్ సొసైటీ ప్రదర్శన ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ దేశంలో చేనేత వస్త్రాలకు మంచి డిమాండ్ ఉందన్నారు. ఎన్ని ఫ్యాషన్ దుస్తులు వచ్చినా చేనేత వస్త్రాలు ధరిస్తే హుందాతనం వస్తుందన్నారు. నాణ్యమైన చేనేత, హస్తకళలను ఆదరించాలని పిలుపునిచ్చారు. నిర్వాహకులు చిరంజీవి మాట్లాడుతూ ఈనెల 19 వ తేదీ నుంచి వచ్చే నెల 10 వ తేదీ వరకు ప్రదర్శన ఉంటుందన్నారు. హ్యాండ్‌లూమ్‌పై 20 శాతం, హ్యాండీ క్రాఫ్ట్స్‌పై 10 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని చెప్పారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థికి ఉపకార వేతన చెక్కును అందజేస్తున్న కలెక్టర్

ఓర్వకల్లు : మండలంలోని కాల్వబుగ్గ గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. సంయమ-2017 అనే కాన్సెప్ట్‌తో ఆకర్ష్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ 1986 నుంచి పదోతరగతి పూర్తిచేసిన విద్యార్థులను ఒకే వేదికపై చేర్చడం హర్షించదగిన విషయమన్నారు. పాఠశాలకు చెందిన పూర్వపు విద్యార్థిని శిల్ప వైద్య రంగంలో ఉద్యోగం పంపాదించడమే గాక సివిల్స్‌లో ప్రతిభ చూపడంతో ఆమెను అభినందించారు. అనంతరం గత ఏడాది పదో తరగతిలో ప్రతిభ కనబరచిన మల్లికార్జున, అరుణ్, రంగస్వామి, శంకర్‌రెడ్డితో పాటు ఈ ఏడాది ప్రతిభ చూపిన పదో తరగతి విద్యార్థులు జకరయ్య, వెంకటసుబ్బయ్య, శేఖర్, అను లకు పూర్వ విద్యార్థుల సహకారంతో రూ.10 వేల చొప్పున ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. అలాగే పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఆకర్ష్ సంఘం సేవలను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్, ప్రసాద్ రావు, సంఘ సభ్యులు కిరణ్ కుమార్, దాసన్న, క్రాంతి కిరణ్, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఇసుక రూ. 1700

- లోడింగ్, డ్రైవర్ బత్తా కలిపి నిర్ణయం
- రీచ్ నుంచి దూరాన్ని బట్టి అదనపు చార్జీలు

కర్నూలు (అగ్రికల్చర్) : ఎట్టకేలకు ఉచిత ఇసుక తరలింపునకు ప్రభుత్వ యంత్రాంగం బాడుగలు ఖరారు చేసింది. ఇప్పటి వరకు ట్రాక్టరు బాడుగ ఖరారు చేయక పోవడంతో యజమానులు అడ్డగోలుగా డబ్బు వసూలు చేశారు. రీచ్ దగ్గర ఇసుక ఉచితమే అయినా, బాడుగలు ఎక్కువగా ఉండడంతో వినియోగదారులకు ఏ మాత్రం ఉపశమనం లభించింది లేదు. దీంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సత్యనారాయణ ట్రాక్టర్ బాడుగలు ఖరారు చేసేందుకు జిల్లా ఇసుక ధర నిర్ణయ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీకి చైర్మన్‌గా కలెక్టర్ ఉండగా, ఎస్పీ, డీటీసీ, మైనింగ్ ఏడీ, నీటి పారుదలశాఖ ఇఇలు సభ్యులుగా ఉండి వీటిని ఖరారు చేశారు. ట్రాక్టరు ఓనర్ల సంఘాలతో చర్చించి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఇసుక రీచ్‌లు 10 ఉన్నాయి. ఇవన్నీ తుంగభద్ర నదిలోనే ఉన్నాయి. ఇవి గాక మరో ఆరు రీచ్‌లను గుర్తించారు. నదిచాగిలో 2, నాగులదిన్నెలో ఒకటి, గుడికంబాలిలో మూడు రీచ్‌లను గుర్తించారు. త్వరలోనే వీటికి కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా ఇసుక కమిటీ క్లియరెన్స్ ఇచ్చే అవకాశం ఉంది.

ట్రాక్టరు బాడుగ వివరాలు..

ఇసుక తరలించడానికి ట్రాక్టరు బాడుగ రూ.1000, లోడింగ్ చార్జీ రూ.400, డ్రైవర్ బత్తా రూ.300గా నిర్ణయించారు. మొత్తంగా ట్రాక్టరు బాడుగ రూ.1700 నిర్ణయమైంది. ఇసుక రీచ్ నుంచి ఐదు కిలో మీటర్ల లోపు తరలించుకోవాలంటే కిలో మీటరుకు అదనంగా రూ.11, అలాగే 20కిలో మీటర్ల వరకు రూ.15, ఆపైన ఉంటే రూ.28 ప్రకారం రూ.1700కు అదనంగా చెల్లించాల్సి ఉంటుందని మైనింగ్ ఏడీ నాటరాజన్ తెలిపారు. బాడుగల వివరాలను ప్లెక్సీ ముద్రించి కలెక్టర్ కార్యాలయం, ఇతర ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. ఈ ధరలకు మించి ఎక్కువ బాడుగలు వసూలు చేస్తే 08518, 273022, 91006 88845కు ఫోన్ చేయవచ్చని సూచించారు.

జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఇసుక రీచ్‌ల వివరాలు

గ్రామం	రీచ్‌ల సంఖ్య
ఈర్లదిన్నె	1
పడిదెంపాడు	1
మేముగోడు	1
క్కందిన్నె	1
శాతానుకోట	1
బిజినివేముల	1
గుండ్రేవుల	2
ముద్దటమాగి	2

ప్రధాన పట్టణాల్లో ట్రాక్టర్ ఇసుక వివరాలు

పట్టణం	బాడుగ
కర్నూలు	రూ.2,250
ఆదోని	రూ.2000
ఆత్మకూరు	రూ.2,500
డోన్	రూ.3,000
నంద్యాల	రూ.4,500

ఈరన్న సన్నిధిలో కర్ణాటక హైకోర్టు జడ్జి



పూజలో కుటుంబ సమేతంగా కర్ణాటక హైకోర్టు జడ్జి



పూజలు నిర్వహిస్తున్న స్పెషల్ కలెక్టర్ దంపతులు

కౌతాళం: ఉరుకుంద ఈరన్నస్వామి సన్నిధిని కర్ణాటక హైకోర్టు జడ్జి సోమశేఖర్ ఆదివారం కుటుంబ సామెంతంగా సందర్శించారు. శ్రావణమాసం చివరి రోజు కావడంతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈఓ మల్లికార్జున ప్రసాద్, పాలకమండలి చైర్మన్ చెన్నబసప్ప జడ్జికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన అర్చకుడు ఈరప్పస్వామి జడ్జిని శాలువకప్పి పూలమాలతో సన్మానించారు. కౌతాళం ఎస్‌ఐ సుబ్రమణ్యంరెడ్డి గట్టిపోలీసు బందబస్తు ఏర్పాటు చేశారు.

స్వామి సన్నిధిలో అనంతపురం స్పెషల్ కలెక్టర్

ఉరుకుంద ఈరన్న స్వామిని అనంతపురం స్పెషల్ కలెక్టర్ శ్రీనివాసరావు కుటుంబ సామెతంగా ఆదివారం దర్శించుకున్నారు. అధికారులు, చైర్మన్ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. శాలువ పూలమాలలతో సన్మానించారు.

రాజీవ్ సేవలు చిరస్మరణీయం



రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కర్నూలు (ఓల్డ్‌సిటీ): రాజీవ్‌గాంధీ దేశ ప్రధానిగా చేసిన సేవలు చిరస్మరణీయమని, సమాచార సాంకేతిక వ్యవస్థను పరిచయం చేసిన ఘణత ఆయకే దక్కిందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సర్దార్ బుచ్చిబాబు అన్నారు. ఆదివారం స్థానిక కళావెంకట్రావ్ భవనంలో ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి నిర్వహిచి రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో సర్దార్ బుచ్చిబాబు మాట్లాడుతూ భారత ప్రధానిగా పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నాని కొనియాడారు. ఓటు హక్కును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించిన ఘనత రాజీవ్‌దేనన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ ఆకెపోగు వెంకటస్వామి, డీసీసీ ప్రధాన కార్యదర్శులు ఎం.పి.తిప్పన్న, కె.పెద్దారెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఎస్.ఖలీల్‌బాషా, సేవాదళ్ అధ్యక్ష కార్యదర్శులు సజ్జాద్ హుసేన్, చక్రపాణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే అవసరం

కర్నూలు(టౌన్) : ఆరోగ్యానికి, ఆత్మరక్షణకు కరాటే సాధన అవసరమని యూనివర్సల్ కరాటే చైర్మన్ బొల్లెద్దుల రామకృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక పెద్దమార్కెట్ ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల క్రీడా మైదానంలో కరాటే మార్షల్ ఆర్ట్స్ బెల్ట్ గ్రేడింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం కలర్ బెల్ట్‌లు సాధించిన చిన్నారులకు బెల్ట్‌లను ప్రదానం చేశారు. ఎగ్జామినర్‌గా నాగరాజు, శివ, మహావీర్, చిన్నశ్రీనులు వ్యవహరించారు. కార్యక్రమంలో యూనివర్సల్ కరాటే మాస్టర్ టి.శ్రీనివాసులు పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

గొప్ప సాహితీవేత్త హీరాలాల్

• సుప్రసిద్ధ కవి వాడ్రేవు చినవీరభద్రుడు

కర్నూలు(కల్చరల్‌) : కర్నూలు జిల్లా రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, కవి, రచయిత, చరిత్ర పరిశోధకులు హీరాలాల్‌ కర్నూలు గర్వించదగ్గ గొప్ప సాహితీవేత్త అని సుప్రసిద్ధ కవి, రచయిత, రాష్ట్ర గిరిజనాభివృద్ధి సంస్థ అడిషనల్‌ డైరెక్టర్‌ వాడ్రేవు చినవీరభద్రుడు అన్నారు. స్థానిక మద్దూర్‌నగర్‌లోని పింగళి సూరన తెలుగు తోట ప్రాంగణంలో కర్నూలు జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగిన హీరాలాల్‌ ప్రథమ వర్ధంతి సభలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హీరాలాల్‌ తాడికొండ రెసిడెన్షియల్‌ పాఠశాలలో హిందీ పండితులుగా పనిచేసేటప్పుడు తాను ఆ పాఠశాలలో చదువుకున్నానని, పాఠాలు చెప్పడంలో హీరాలాల్‌ ఒక ప్రత్యేక శైలిని పాటించారన్నారు. తాను సమాజంలో సాహితీవేత్తగా గుర్తింపు పొందేందుకు హీరాలాల్‌ స్ఫూర్తిదాయక బోధనే కారణమన్నారు. సభలో పాల్గొన్న కర్నూలు జిల్లా రచయితల సంఘం కార్యదర్శి గన్నమరాజు సాయిబాబా మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో 1970 దశకం లోనే జిల్లా రచయితల సంఘాన్ని ఏర్పాటు చేసిన హీరాలాల్‌ కర్నూలు జిల్లా సాహిత్యాభిమానుల గుండెల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. హీరాలాల్‌ తనయుడు, సీనియర్‌ పాత్రికేయులు విద్యారణ్య మాట్లాడుతూ తెలుగు సాహితీ రంగానికి తన తండ్రి చేసిన సేవ అపారమైనదన్నారు. హీరాలాల్‌ పేరిట తమ కుటుంబం ప్రతి సంవత్సరం ఒక కవి, రచయితకు పురస్కారం అందజేస్తుందన్నారు. ప్రథమ వర్ధంతి సందర్భంగా కర్నూలుకు చెందిన యువ కవి, రచయిత పుల్లా రామాంజినేయులుకు ఈ తొలి పురస్కారం ఇస్తున్నామని చెప్పారు. సభలో పాల్గొన్న ప్రముఖ జానపద కవి డాక్టర్‌ వి.పోతన మాట్లాడుతూ హీరాలాల్‌ కవిగా, రచయితగా, ప్రధానంగా చరిత్ర పరిశోధకుడుగా సాగించిన సాహితీ ప్రస్థానం పలువురికి ఆదర్శప్రాయమని చెప్పారు. ఆయన ప్రోత్సాహంతోనే తాను కొండారెడ్డిబురుజుపై పాట రాయగలిగానన్నారు. అనంతరం హీరాలాల్‌ స్మారక సాహితీ పురస్కారాన్ని పుల్లా రామాంజనేయులుకు వాడ్రేవు చినవీరభద్రుడు, విద్యారణ్య, గాడిచెర్ల ఫౌండేషన్‌ అధ్యక్షులు చంద్రశేఖర్‌ కల్కూరా, తెలుగు భాషా వికాస ఉద్యమం రాష్ట్ర కార్యదర్శి జె.ఎస్‌.ఆర్‌.కె. శర్మ అందజేశారు. భాగవతరత్న పురస్కారం అందుకున్న వీఫూరి వెంకటేశ్వర్లును అతిథులు సత్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్‌ కె.జి.గంగాధర్‌రెడ్డి, రచయిత్రి దండెబోయిన పార్వతి, సయ్యద్‌ జహీర్‌ అహ్మద్‌ తదితరులు పాల్గొన్నారు.


సుప్రసిద్ధ సాహితీవేత్త వాడ్రేవు చినవీరభద్రుడిని సన్మానిస్తున్న దృశ్యం

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం

– రాజ్యసభ సభ్యుడు టి.జి.వెంకటేష్‌


విద్యార్థులను సత్కరించిన టి.జి.వెంకటేష్‌

కర్నూలు(టౌన్‌) : ఆర్యవైశ్యులకు అండగా ఉంటామని రాజ్యసభ సభ్యుడు టి.జి.వెంకటేష్‌ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వెంకటరమణ కాలనీలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో అవోపా ఆధ్వర్యంలో ఆర్థిక సహకార పంపిణీ, ప్రతిభా పురస్కారాలు, ఆదర్శ విద్యార్థులకు సన్మానం, అవోపా బాలుర వసతి, పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాలు నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టి.జి.వెంకటేష్‌ ప్రతిభా పురస్కారాలు పొందిన బాలబాలికలను సత్కరించారు. కార్యక్రమంలో అవోపా నాయకులు ప్రసాద్‌, నాగేశ్వరరావు, రత్నప్రసాద్‌, లక్ష్మీనారాయణ, పారిశ్రామికవేత్త టి.జి.శివరాజ్‌ తదితరులు పాల్గొన్నారు.

నిరంతర సాధనతో క్రీడల్లో రాణింపు


కలర్‌ బెల్ట్‌లు అందజేస్తున్న డాక్టర్‌ శంకర్‌శర్మ

కర్నూలు(టౌన్‌) : నిరంతర సాధనతో క్రీడల్లో రాణించవచ్చని గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్‌ డాక్టర్‌ శంకర్‌ శర్మ అన్నారు. ఆదివారం స్థానిక కింగ్‌ మార్కెట్‌లోని కేఎంసీ పార్కు మైదానంలో తైక్వాండో బెల్ట్‌ గ్రేడింగ్‌ పరీక్షలు నిర్వహించారు. అనంతరం బెల్ట్‌ గ్రేడింగ్‌ పరీక్షల్లో అర్హత సాధించిన విద్యార్థులకు ఆయన కలర్‌ బెల్ట్‌లను అందజేశారు. కార్యక్రమంలో తైక్వాండో మాస్టర్లు టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శ్రీనివాసరెడ్డిపై దాడి హేయమైన చర్య

కర్నూలు(న్యూసిటీ) : ప్రైవేట్‌ పాఠశాలల అసోసియేషన్‌ జిల్లా అధ్యక్షుడు కేవీఆర్‌ . శ్రీనివాసరెడ్డిపై వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు కె. కిష్టన్న అన్నారు. ఆదివారం రాత్రి వినాయక దేవాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీనివాసరెడ్డిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్‌ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమిశెట్టి వెంకట్రామయ్య, నగర అధ్యక్షుడు డాక్టర్‌ లక్కిరెడ్డి అమర సింహారెడ్డి, నగర కార్యదర్శి మాళింగి భానుప్రకాష్‌, రాష్ట్ర సహకోశాధికారులు ఎస్‌, ప్రాణేష్‌, సందండి మహేశ్వర్‌, బజరంగ్‌దళ్‌ రాష్ట్ర నాయకుడు వేదప్రకాష్‌, నగర కోశాధికారి రమేష్‌ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ నాయకులను కఠినంగా శిక్షించాలి

కర్నూలు(టౌన్‌) : ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని ప్రీతిబాయి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన ప్రైవేటు స్కూల్స్‌ యాజమాన్యం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై దాడి చేసిన ఎస్‌ఎఫ్‌ఐ గూండాలను కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు హరీష్‌ బాబు ఆదివారం ప్రకటనలో డిమాండ్‌ చేశారు. గతంలో ఎస్‌ఎఫ్‌ఐ సంఘం నాయకులకు చందాలు ఇవ్వలేదన్న సాకుతోనే ఆయనపై దాడి చేశారని చెప్పారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు స్కూల్స్‌ చేపడుతున్న బంద్‌కు బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు.

గర్భస్థ శిశువుల ఆరోగ్యం పసిగట్టొచ్చు

• ఫీటల్‌ మెడిసిన్‌ స్పెషలిస్టు డాక్టర్‌ దీపిక సాయిరెడ్డి



మాట్లాడుతున్న డాక్టర్‌ దీపిక సాయిరెడ్డి

కర్నూలు(హాస్పిటల్‌): ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా గర్భస్థ శిశువుల ఆరోగ్యాన్ని పసిగట్టవచ్చని ఫీటల్‌ మెడిసిన్‌ స్పెషలిస్ట్‌ డాక్టర్‌ దీపిక సాయిరెడ్డి చెప్పారు. కర్నూలు ఆబ్‌స్ట్రిక్‌ అండ్‌ గైనకాలజి సొసైటీ, రెయిన్‌బో చిల్డ్రన్స్‌ హాస్పిటల్స్‌ సంయుక్తంగా ఆదివారం స్థానిక సైన్‌ రెసిడెన్సీలో గర్భిణిలు, గర్భస్థ శిశువులకు సంబంధించి పలు అంశాలపై వర్క్‌షాప్‌ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్‌ దీపికారెడ్డి మాట్లాడుతూ గర్భస్థ శిశువులకు తలెత్తే పలు లోపాలు, వాటి గుర్తింపు, నివారణ వంటి అంశాలతో పాటు ప్రసవం తర్వాత నెలలు నిండకుండా జన్మించే శిశువులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆధునిక వైద్యచికిత్స పద్ధతుల ద్వారా సరైన వైద్యం అందించి సాధారణ ప్రసవం ద్వారానే ఆరోగ్యవంతమైన శిశువును కనవచ్చన్నారు. అలాగే నెలలు నిండకుండానే జన్మించే శిశువుకు కూడా పూర్తి సంరక్షణ అందించేలా ఆధునిక వైద్య శాస్త్రం దోహదపడుతుందన్నారు. ఇటీవల కాలంలో సిజేరియన్లు ఎక్కువ అవుతున్నాయనే విషయంపై ఆమె స్పందిస్తూ తప్పనిసరి అత్యవసర పరిస్థితుల్లో తప్పితే మిగిలిన సందర్భాల్లో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు అందించాలనే నియమం తప్పనిసరి అని, తద్వారా బిడ్డకు పలు రోగాలు రాకుండా ఆరోగ్యంగా ఎదిగేందుకు వీలవుతుందన్నారు. సమావేశంలో ఆబ్‌స్ట్రిక్‌ అండ్‌ గైనకాలజి సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్‌ మాణిక్యరావు, జిల్లా అధ్యక్షురాలు డాక్టర్‌ టి. జ్యోతిర్మయి, గైనకాలజి విభాగం వైద్య నిపుణులు డాక్టర్‌ ప్రణతిరెడ్డి, డాక్టర్‌ శృతిరెడ్డి, అనెస్తెటిస్ట్‌ డాక్టర్‌ సునీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చైనా వస్తువులను నిషేధించాలి



కర్నూలు(న్యూసిటీ): చైనా వస్తువులను నిషేధించాలని రాష్ట్రీయ స్వయం సేవక్‌ సంఘ్‌ (ఆర్‌ఎస్‌ఎస్‌) రాష్ట్ర కన్వీనర్‌ భగవాన్‌ తెలిపారు. ఆదివారం పాతబస్టాండు, సి.క్యాంప్‌, సెయింట్‌ జోసెఫ్‌ కళాశాల నుంచి స్కూటర్‌ ర్యాలీలు నిర్వహించారు. అనంతరం రాజవిహార్‌ సెంటర్‌ వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... చైనా వస్తువుల వినియోగానికి స్వస్తి పలకాలని ప్రజలను కోరారు. తర్వాత చైనా దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్‌ బద్రినాథ్‌, ప్రచార కార్యదర్శి విశ్వనాథ్‌, నాయకులు వెంకటరెడ్డి, శ్యామ్‌ పవర్‌, చంద్రశేఖర్‌, రాఘవ, సత్యం, సుమన్‌, హరిసుందర్‌ తదితరులు పాల్గొన్నారు.

పార్కులు..నిర్లక్ష్యానికి ఆనవాళ్లు



ఆదిత్య నగర్‌లో నిలిచిపోయిన పార్కు ప్రహరీ నిర్మాణం (ఇన్‌సెట్‌) విఠల్‌నగర్‌ గేటు వద్ద ఖాళీగా మున్సిపల్‌ కార్పొరేషన్‌ స్థలం

కల్లూరు: మున్సిపల్‌ కార్పొరేషన్‌ పరిధిలోని 26వ వార్డులో ఉన్న పార్కుల అభివృద్ధి అటకెక్కింది. వార్డు పరిధిలో విఠల్‌నగర్‌, కృష్ణానగర్‌, న్యూకృష్ణానగర్‌, ఆదిత్య నగర్‌, మయూరి హోమ్స్‌, తారకరామ కాలనీ, రాజీవ్‌కాలనీ తదితర కాలనీలలో సుమారు రూ.15 వేల జనాభా ఉంది. విఠల్‌ నగర్‌, ఆదిత్య నగర్‌లలో పార్కు స్థలాలు ఉన్నాయి. వీటిని అభివృద్ధి చేయడంలో మున్సిపల్‌ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆదిత్య నగర్‌లోని పార్కు స్థలాన్ని రక్షించాలంటూ స్థానిక కాలనీవాసులు ఆందోళన చేయగా కేవలం పార్కు స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని చెప్పారు. కేవలం సిమెంట్‌ పిల్లర్లు ఏర్పాటు చేసి అభివృద్ధిని గాలికి వదిలేశారు. ఇక్కడ పార్కు స్థలాన్ని కబ్జా చేసేందుకు అనేకమంది కుట్రలు పన్నుతున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అలాగే దేవనగర్‌ రైల్వే గేటు నుంచి సుమారు 100 మీటర్ల పొడవునా పార్కు స్థలం ఉంది. ఈ స్థలంలో వాకింగ్‌ ట్రాక్‌ లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్కుల అభివృద్ధి చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

వాకింగ్‌ ట్రాక్‌ ఏర్పాటు చేయాలి



దేవనగర్‌ రైల్వే గేటు నుంచి మురుగు కాలువ వెంట ఉన్న ఖాళీ స్థలాన్ని పార్కుగా అభివృద్ధి చేయాలి. పార్కు స్థలం పొడవుగా ఉంటుందని, ఆ స్థలాన్ని వాకింగ్‌ ట్రాక్‌గా అభివృద్ధి చేస్తే వృద్ధులకు, మహిళలకు నడిచేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. పార్కులో కూర్చోవడానికి, నడవడానికి అనుకూలంగా ఉంటుంది. –కె సి నాగన్న, విఠల్‌ నగర్‌

కబ్జాదారుల నుంచి పార్కులను కాపాడాలి



శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం వెనుక భాగంలో ఉన్న పార్కు స్థలంపై కబ్జాదారుల కన్ను పడింది. రెండేళ్ల క్రితం కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా గుడిసెలు ఏర్పాటుచేశారు. విషయం తెలుసుకున్న వార్డు ప్రజలు వారిపై తిరుగుబాటు చేశారు. కబ్జాదారులు పారిపోయారు. పార్కు స్థలానికి ప్రహరీ నిర్మించాలని అధికారులను కోరాం. కాని అధికారులు ప్రహరీ కోసం సిమెంట్‌ పిల్లర్లు వేయించి వదిలేశారు. –డి రామచంద్రుడు, కాలనీవాసి

గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్ బయాలజీ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) క్షీరదాలు

2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
3) గోదురుకప్ప, కుందేలు
4) కుందేలు, పావురం

3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
1) తొండలు 2) సర్పాలు
3) కప్పలు 4) డిప్నాయ్

4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.

5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
1) స్వరపేటిక 2) గ్రసని
3) కంఠబిలం 4) ఉపజిహ్వ

6. జీర్ణక్రియ, శోషణం జరిగే ఆహారనాళ భాగం ఏది?
1) జీర్ణాశయం 2) పేగు
3) పురీషనాళం 4) ఆస్య కుహరం

7. చిన్న పిల్లల్లో జీరాప్తాల్మియా, పెద్దవారిలో నిక్టోలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
1) డి 2) ఎ 3) ఇ 4) కె

8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
3) విటమిన్లు 4) లిపిడ్లు

9. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ప్లీహాన్ని రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహాన్ని 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
3) సి మాత్రమే సరైంది
4) ఎ, బి, సిలు సరైనవే

10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
3) వృక్క ధమని 4) మహా ధమని

11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
3) ఐరిస్ 4) దృఢస్తరం

12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
1) హృదయ స్పందన 2) రక్తపీడనం
3) 1, 2 4) ఏదీ కాదు

13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్లు
3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు

14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
2) ఇన్సులిన్, గ్లూకగాన్
3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్

15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
1) స్పిర్నా 2) అంబ్లిస్టోమా
3) కంగారు 4) డ్రాకో

16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపు రంగు 2) పడగ
3) రాళ్లల్లో నివసించడం వల్ల
4) పడగ, మూడో అధిఉష్ట పొలుసు

17. బాతు ముక్కు(డక్ బిల్ల్) ప్లాటిపస్ అనేది..?
1) విలుప్త సరీసృపం 2) పక్షి
3) మంచినీటి చేప 4) క్షీరదం

18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది

19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
1) నునుపు కండరాలు
2) రేఖిత కండరాలు
3) హృదయ కండరాలు 4) ఏదీకాదు

20. జతపరచండి.
a) కుంతకాలు i) 4
b) రదనికలు ii) 8
c) అగ్ర చర్వణకాలు iii) 8
d) చర్వణకాలు iv) 10
v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.
a) పుర్రె ఎముకలు i) 18
b) కపాల ఎముకలు ii) 22
c) పక్కటెముకలు iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు iv) 30
v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
1) లిగమెంట్, టెండాన్స్
2) టెండాన్స్, లిగమెంట్
3) కీలు, సహనోవియల్ ద్రవం
4) కోశరసం, నరాలు

23. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
బి) శాంగ్వివోర్స్ – రక్తాన్ని పీల్చేవి
సి) సూడో రూమినేట్ – కుల్లుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
1) ఎ, బి
2) ఎ, సి 3) సి మాత్రమే
4) ఎ, బి, సి

24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
3) ప్లేట్‌లెట్స్ 4) పైవన్నీ

25. జతపరచండి.

తెల్ల రక్తకణాలు	ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్	i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్	ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్	iii) మైక్రో పోలీస్‌మెన్
d) లింపోసైట్స్	iv) గాయాలను మాన్పడం
	v) బ్లడ్ కేన్సర్‌కు కారణం

1) a-ii, b-iv, c-iii, d-i
2) a-i, b-ii, c-iii, d-v
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-v, b-iv, c-iii, d-ii

26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
2) మూత్రంలోని యూరియా.. బాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
3) బాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
4) యూరికామ్లం.. యూరియాగా మారడం

27. జతపరచండి.

శరీర భాగాలు	అధ్యయనం
A) హృదయం	i) ఫ్రినాలజీ
B) మెదడు	ii) నెఫ్రాలజీ
C) కాలేయం	iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు	iv) పల్మనాలజీ
	v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థ్రోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
4) అతుకుల కాళ్లు

29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
1) పెడిక్యులస్ 2) దోమ
3) టిక్ 4) మైట్స్

30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
3) లక్క కీటకం, పట్టుపురుగు, తేనెటీగ
4) రైస్ వీవిల్, పట్టుపురుగు, తేనెటీగ

31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
1) పింక్టాడ 2) నియోఫిలైన
3) నాటిలస్ 4) జాంకస్

32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
1) పొరిఫెరా 2) మలస్కా
3) అనిలెడా 4) ఇకైనోడర్మేటా

33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
3) జలగ 4) పైలా

34. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరసక్రమం ఏది?
1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగదారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగదారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగదారులు – ప్రాథమిక వినియోగదారులు

36. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
బి) ఆప్సిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి మాత్రమే

37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
1) స్వేద గ్రంథులు
2) సెబేషియస్ గ్రంథులు
3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు

38. మైటాసిస్ దేనిలో జరుగుతుంది?
1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
3) పిండం 4) అండం

39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
1) అగార్ – అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వరేఖ

41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
1) ప్రజాతి 2) జాతి
3) కుటుంబం 4) రాజ్యం

42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
1) ఫలం 2) పుష్ప విన్యాసం
3) మొగ్గ 4) పుష్పం

43. కింది వాటిలో సరికానిది?
1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. పాబేసి కుటుంబానికి చెందినవి
2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
3) వంగ, టమాట, బంగాళదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియేసి కుటుంబానికి చెందినవి

44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
1) మధ్య ఫలకవచం
2) అంతర ఫలకవచం
3) బాహ్య ఫలకవచం 4) విత్తనం

45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
3) కేంద్రక రసం 4) కణరసం

46. పక్వ స్థితిలో ఉన్న టమాట ఫలాన్ని సూదితో గుచ్చితే నీరు లాంటి ద్రవం వస్తుంది. ఈ ద్రవం నిల్వ ఉండే భాగాన్ని ఏమంటారు?
1) కణ ద్రవ్యం 2) ప్లాస్టిడ్
3) రిక్తిక 4) కేంద్రకం

47. క్షయకరణ విభజనలో ఏ దశ కొత్త జాతుల ఆవిర్భావానికి, పరిణామ మార్పులకు తోడ్పడుతుంది?
1) డిప్లోటీన్ 2) డయాకైనెసిస్
3) జైగోటీన్ 4) పాకిటీన్

48. జతపరచండి.
జాబితా – I
i) వృక్ష రాజ్య ఉభయచరాలు
ii) బొటానికల్ స్నేక్స్
iii) ఫానిరోగామ్స్
iv) కవచ రహిత విత్తనాలు (నగ్న విత్తనాలు) ఉండే మొక్కలు
జాబితా – II
a) వివృత బీజాలు
b) బ్రయోఫైటా మొక్కలు
c) టెరిడోఫైటా మొక్కలు
d) పుష్పించని మొక్కలు
e) పుష్పించే మొక్కలు

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	v	i
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

49. గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?
1) డెలొవిబ్రియో బ్యాక్టీరియోవోరస్
2) బాసిల్లస్ డీనైట్రోఫికెన్స్
3) సూడోమోనాస్ పుటిడా
4) క్లాస్ట్రీడియం బోట్యులినమ్

50. కింది వాటిలో ఏక కణ ప్రొటీన్‌గా ఉపయోగపడని జీవి ఏది?
1) ఈస్ట్ 2) బ్యాక్టీరియా
3) వైరస్ 4) శైవలం

సమాధానాలు

1) 1	2) 4	3) 3	4) 2	5) 4
6) 2	7) 2	8) 4	9) 4	10) 2
11) 1	12) 3	13) 2	14) 2	15) 3
16) 4	17) 4	18) 3	19) 2	20) 1
21) 1	22) 1	23) 3	24) 3	25) 1
26) 2	27) 2	28) 4	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 3	35) 2
36) 3	37) 2	38) 2	39) 1	40) 2
41) 2	42) 3	43) 3	44) 1	45) 2
46) 3	47) 4	48) 2	49) 1	50) 3

How many persons are there..



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5): Read the information carefully and answer the following questions:

Seven friends A, B, C, D, E, F and G play different games - Cricket, Volleyball, Football, Basketball, Badminton, Snooker and Tennis not necessarily in the same order. Each one of them has a liking for a different character- Thor, Ironman, Hulk, Spiderman, Captain America, Deadpool and Hawk Eye not necessarily in the same order. Three of them are boys. A likes Spiderman but does not play Cricket. The one who plays Volleyball likes Hawk Eye and is a boy. C plays Tennis and does not like Hulk. D plays Football and he does not like Thor. F likes Hawk Eye and E likes Deadpool. The one who likes Ironman plays Badminton. B does not like Badminton.The boy who plays Basketball likes Captain America.

1. Who plays Volleyball?
1) A 2) G 3) F
4) Cannot be determined
5) None of these

2. Which of the following is the group of boys?
1) F, C, D 2) F, B, D
3) B, D, A
4) Cannot be determined
5) None of these

3. Which game is played by E?
1) Volleyball 2) Badminton
3) Snooker 4) Cricket
5) None of these

4. Who plays Snooker?
1) A 2) B 3) E
4) Cannot be determined
5) None of these

5. Which of the following combinations of Character - Person - Game is correct?
1) Ironman - G - Basketball
2) Captain America - D - Football
3) Dead pool - E - Volleyball
4) Ironman - G - Badminton
5) None of these

6. Which character is liked by 'B'?
1) Captain America
2) Thor 3) Hulk
4) Ironman 5) None of these

Directions (Q.No. 7 - 12): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: 35 24 maintain 87 safe distance 60 12 other cats
Step-1: cats 35 24 maintain 87 safe distance 60 other 12
Step-2: 24 cats 35 maintain 87 safe 60 other 12 distance
Step-3: maintain 24 cats 87 safe 60 other 12 distance 35
Step-4: 60 maintain 24 cats 87 safe 12 distance 35 other
Step-5: safe 60 maintain 24 cats 12 distance 35 other 87

And Step 5 is the last step of the above arrangement, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate steps for the given input.

IBPS RRB Special Reasoning

Input: 35 and 15 days concept time 50 75 be 60

7. Which element is third the right of the element which is seventh element from the right end in the last step of the given arrangement?
1) 75 2) time 3) be
4) 60 5) days

8. What is the position of 'concept' from the right end in the second - last step of the given arrangement?
1) Eighth 2) Sixth 3) Ninth
4) Seventh 5) Tenth

9. Which element/s is/ are exactly between 'concept' and 'time' in the fourth step of the given arrangement?
1) Both 'and' and '35'
2) days
3) There is no element
4) Both 'days' and 'concept'
5) 35

10. What is the position of 'concept' from the left of '60' in the third step of the given arrangement?
1) Fourth 2) Sixth
3) Ninth 4) Seventh
5) Fifth

11. In which step of the given arrangement are the elements 'time 50 75 60' found in the same order?
1) Fourth 2) Second
3) Third 4) Fifth
5) The given order of elements is not found in any step

12. Which of the following is the last step of the given arrangement?
1) time 60 concept 35 and 15 be 50 days 75
2) time days concept be and 15 35 50 60 75
3) 15 35 50 60 75 time days concept be and
4) time days concept be and 15 35 50 60 75
5) time 75 concept 50 15 and be 35 days 60

Directions (Q. No. 13 - 18): Study the following information carefully and answer the given questions.

There are six sports persons A, D, O, P, Q and R whose earnings are different based on their performance. Each one has a different pet name - Viru, Tillu, Bannu, Fani, Chinna and Pari but not necessarily in the same order. Each one has a car of different colour- blue, white, green, violet, yellow and black, again not necessarily in the same order. Bannu earns less than Chinna. Tillu owns black car. There is only one in between the person who has green colour car and Tillu in the order of earnings. Chinna has blue colour car. The person who has white colour car is the highest earner. There are two persons between D and P in the order of earnings. Neither D nor P owns white car. Q, who is Bannu, earns more than Viru and the one who owns black car. There are two persons between Bannu and A in the order of earnings. A is not the least earner. O earns less than only P and Pari. The person who owns violet car is earning least.

13. How many persons are there between A and R in the order of earning?
1) One 2) Two 3) Three
4) Four 5) None

14. Who earns more than only the least earner?
1) A 2) O 3) Q
4) Tillu 5) None of these

15. Who among the following earns maximum?
1) A 2) O 3) Q
4) The person whose pet name is Chinna
5) None of these

16. Which of the following is not correct?
1) A Pari White
2) P Chinna Blue
3) R Viru Violet
4) O Fani Yellow
5) D Tillu Black

17. Who is Fani?
1) A 2) O 3) R
4) D 5) None of these

18. Who is ranking third in the descending order of earning?
1) A 2) O 3) Q
4) P 5) None of these

Directions (Q.No. 19 - 22): Study the following arrangement of letters, digits and symbols carefully to answer the questions given below.

A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

19. If all the numbers are deleted from the above arrangement, and the remaining set of elements is reversed, then which of the following will be fourth to the left of the 10th element from the left end?
1) £ 2) E 3) Z
4) = 5) None of these

20. If every third element is dropped from the first in the above series till the end, then how many symbols, letters and numbers respectively which remain in the series?
1) 6,6,4 2) 5,5,6
3) 6,4,6 4) 4,6,6
5) None of these

21. How many such symbols are there in the arrangement each of which is not immediately followed by a number?
1) Five 2) Four 3) One
4) Two 5) None of these

22. If 1©5 is related to P8Z in a certain way, then in the same way G9A is related to:
1) 8=P 2) £L?
3) 87L 4) 8=@
5) None of these

Key with Explanations

(1-6):

Person	Gender	Character	Game
A	–	Spiderman	Snooker
B	+	Captain America	Basketball
C	–	Thor	Tennis
D	+	Hulk	Football
E	–	Deadpool	Cricket
F	+	Hawk Eye	Volleyball
G	–	Ironman	Badminton

1) 3 **2) 2** **3) 4** **4) 1**
5) 4 **6) 1**

(7-12):
Words have been picked up alphabetically and numbers have been picked up in ascending order.

In the first step, Word and number have been arranged in the first position and last position respectively.

In the second step word and number have been arranged in the last and the first position respectively, and the process is repeated.

Input: 35 and 15 days concept time 50 75 be 60
Step-1: and 35 days concept time 50 75 be 60 15
Step-2: 35 and days concept time 50 75 60 15 be
Step-3: concept 35 and days time 75 60 15 be 50
Step-4: 60 concept 35 and time 75 15 be 50 days
Step-5: time 60 concept 35 and 15 be 50 days 75

and Step 5 is the last step.

7) 3; be **8) 3;** ninth
9) 1; both 'and' and '35'
10) 2; sixth
11) 2; second
12) 1; time 60 concept 35 and 15 be 50 days 75

(13 -18):


Order of Earnings	Persons	Pet name	Colour of car
Highest earner	A	Pari	White
	P	Chinna	Blue
	O	Fani	Green
	Q	Bannu	Yellow
	D	Tillu	Black
Least earner	R	Viru	Violet

13) 4; Four
14) 4; Tillu **15) 1;** A
16) 4; O Fani Yellow
17) 2; O **18) 2;** O

(19 - 22):
19) 3; Z (? @ P L £ Z)
20) 1; 6,6,4
Symbols: $, ©, β, =, £, @
Letters: A, H, N, Y, Z, P
Numbers: 9,5,3, 8,
21) 2; Four
Symbol immediately followed by letter: © G, β, T, =, Z
Symbol immediately followed by Symbol: @ ?
22) 2; £L?
A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?
The relation between 1©5 and P8Z is as follows:
(3rd from left) 1 © 5 :
+2 +3
(3rd from right) P 8 Z
–2 –3
'+' indicates counting in the forward direction
'–' indicates counting in the backward direction
(6th from left) G 9 A :
–2 –3
(6th from right) £ L ?
+2 +3


లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.



పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి




నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?

భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సమూహం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.



కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం



అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!



హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది




చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు



మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



వరుస కరువు.. సాగు బరువు

- జిల్లాలో 2014 నుంచి దుర్భిక్షం
- ఈ ఏడాది జూలై నుంచి లోటు వర్షపాతమే
- మూడు నెలలు గడిచినా 2,31,569 హెక్టార్లలో సాగు నిల్
- ప్రత్యామ్నాయ పంటల సాగుకు విత్తన కొరత
- పొంచి ఉన్న తాగునీరు, గ్రాసం సమస్య


దేవనకొండ: వర్షం లేకపోవడంతో ఒట్టి భూమిలోనే మినుము విత్తుతున్న తెర్నేకల్ రైతు (ఫైల్)

కర్నూలు(అగ్రికల్చర్):

వరుస కరువుల కారణంగా జిల్లాలో రైతులకు వ్యవసాయం కలిసిరావడం లేదు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడింది మొదలు దుర్భిక్ష పరిస్థితులు కొనసాగుతున్నాయి. 2014 నుంచి ఇదే పరిస్థితి ఉన్నా రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. 2014లో జిల్లాలో 20 మండలాలు, 2015లో 40 మండలాలు, 2016లో 36 మండలాలను కరువు జాబితాలో చేర్చినా అరకొర ఉపశమన చర్యలతో సరిపెట్టారు. ఈ ఏడాది ఖరీఫ్ పంటల సాగులో పురోగతి లేదు. జూన్‌లో ఆశాజనకంగా వర్షాలు కురిసినప్పటికీ జూలై నుంచి వరుణుడు ముఖం చాటేశాడు. ఆగస్టులోనూ తేలికపాటి వర్షాలే గతయ్యాయి. దీంతో వర్షాకాలంలో మూడు నెలలు గడిచిపోతున్నా జిల్లాలోని 90 శాతం చెరువులు, కుంటలకు చుక్క నీరు చేరలేదు. ఈ పరిస్థితిలో పశువులకు నీరు, గ్రాసం సమస్య పొంచి ఉంది. ఇటు పశు సంపదకు, అటు మనుషులకు తాగునీటి సమస్య తీరడం లేదు. వర్షాకాలంలో సైతం వందలాది గ్రామాల్లో 10 రోజులకోసారి కూడా నీరు సరఫరా కాని పరిస్థితి నెలకొంది.

తేలికపాటి వర్షాలే..

జూన్ సాధారణ వర్షపాతం 77.2 మి.మీ. ఉండగా 41శాతం ఎక్కువగా నమోదైంది. అయితే వివిధ మండలాల్లో లోటు వర్షపాతం ఉంది. జూలైలో 117 మి.మీ. సాధారణ వర్షపాతం ఉండగా 46 శాతం లోటుంది. ఆగస్టు సాధారణ వర్షపాతం 135 మి.మీ. ఉండగా ఇరవై రోజులు గడిచినా 71.8 మి.మీ.కే పరిమితమైంది.

పంటల సాగు అంతంతమాత్రమే...

జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు 6,36,403 హెక్టార్లుండగా ఇప్పటి వరకు 4,04,834 హెక్టార్లలోనే పంటలు సాగయ్యాయి. అంటే ఖరీఫ్ మొదలై 80 రోజులు దాటినప్పటికీ 2,31,569 హెక్టార్ల భూముల్లో పంటలు సాగు కాకపోవడం కరువు తీవ్రతకు అద్దం పడుతోంది. కాల్వలకు కూడా నీరు రాకపోవడం, జిల్లాలో ప్రధానంగా సాగు చేసే కర్నూలు సోనా రకం వరికి అదను దాటి పోతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా యంత్రాంగం ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సిద్ధం చేసినా విత్తనాలు మాత్రం అందుబాటులోకి రాలేదు. ఇంతవరకు విత్తనం పడని భూముల్లో ఎర్ర నేలలు 75వేల హెక్టార్ల వరకు ఉన్నాయి. ఈ నేలల్లో స్వల్పకాలిక పంటలైన కొర్ర, మినుము, పెసర ఉలువ, సజ్జ సాగు చేసుకోవాలని వ్యవసాయాధికారులు చెబుతున్నా విత్తన సమస్యతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

తగ్గని పత్తి సాగు విస్తీర్ణం..

వర్షాభావ పరిస్థితుల్లోనూ జిల్లాలో పత్తి సాగు ఏమాత్రం తగ్గలేదు. సాధారణ సాగు 2,08,221 హెక్టార్లుండగా 1,97,699 హెక్టార్లలో సాగైంది. అయితే పంటకు గులాబిరంగు పురుగు బెడద అధికం కావడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ సారి వేరుశనగ సాగు కూడా తగ్గిపోయింది. వర్షాలు లేక అదను దాటి పోవడంతో రైతులు సిద్ధం చేసుకున్న విత్తనాలను సైతం అమ్ముకుంటున్నారు.

ఈ ఏడాది ఖరీఫ్ ప్రధాన పంటల సాగు పరిస్థితి..

పంట	సాధారణ సాగు	ప్రస్తుత సాగు
వరి	76,474	4,790
మొక్కజొన్న	31,399	28,448
కొర్ర	14,192	3,948
కంది	60,835	52,916
మినుము	5,521	11,001
వేరుశనగ	1,10,124	70,131
ఆముదం	35,731	9,341
మిరప	16,936	4,103
ఉల్లి	20,754	9,121
పత్తి	2,08,221	1,97,699
మొత్తం	6,36,403	4,04,834

వర్షపాతం నమోదు వివరాలు..

నెల	సాధారణ వర్షపాతం	నమోదైన శాతం	తేడా
జూన్	77.2	109.2	+ 42
జూలై	117.2	63.5	- 46
ఆగస్టు	135	71.8	- 47

తగ్గిన మిరప సాగు...

గత ఏడాది పోటాపోటీగా మిర్చి సాగు చేసిన రైతులు ఈ ఏడాది మెత్తబడ్డారు. పంట మార్కెట్‌కు వచ్చే సరికి ధర పడిపోవడంతో రైతులకు పెట్టుబడులు కూడా దక్కలేదు. దీంతో ఈ ఏడాది పంట సాగుపై ఆసక్తి చూపలేదు. సాధారణ సాగు విస్తీర్ణం 16,936 హెకార్లుండగా ఇప్పటి వరకు 4,103 హెక్టార్లకు మించలేదు. అయితే మినుము సాగు మాత్రం గణనీయంగా పెరిగింది. సాధారణ సాగు 5521 హెక్టార్లుండగా ఇప్పటికే 11,001 హెక్టార్లలో సాగైంది.

నేడు వైఎస్ జగన్ రోడ్‌షో సాగేదిలా..

నంద్యాల: ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్‌ఆర్‌సీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 13వ రోజు రోడ్‌షో సోమవారం నంద్యాల పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సర్కిల్ నుంచి ప్రారంభమవుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకట రెడ్డి, పార్టీ అభ్యర్థి శిల్పామోహన్ రెడ్డి తెలిపారు. అక్కడి నుంచి మున్సిపాల్ పార్క్, చాంద్‌బాడా, ఫాతిమా స్కూల్, మున్సిపల్ హైస్కూల్ మీదుగా బైర్మల్ సెంటర్, కల్పనా సెంటర్, సాహెబ్‌దర్గా, ముల్లాన్‌పేట క్రాస్‌రోడ్, పెద్దమార్కెట్, గాంధీ చౌక్ వరకు రోడ్‌షో సాగుతుందన్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు గాంధీచౌక్‌లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలనుద్దేశించి ప్రసంగించి ప్రచారం ముగిస్తారని తెలిపారు.

మల్లన్న సన్నిధిలో శర్వానంద్



శ్రీశైలం: శ్రీ భ్రమరాంబామల్లికార్జున స్వామివారి దర్శనార్థం సినిమా హీరో శర్వానంద్ ఆదివారం శ్రీశైలం వచ్చారు. స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. స్వామి అమ్మవార్ల దర్శనం తర్వాత అభిమానులతో మాట్లాడారు. ప్రస్తుతం 'మహానుభావుడు' సినిమాలో నటిస్తున్నట్లు తెలిపారు. షూటింగ్ దాదాపు పూర్తయిందన్నారు. శ్రావణమాసం ముగుస్తున్న సందర్భంగా స్వామి అమ్మవార్ల ఆశీస్సులు కోసం శ్రీశైలానికి వచ్చినట్లు తెలిపారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు వైపీ చలమారెడ్డి, శివారెడ్డి తదితరులున్నారు.

రాష్ట్రస్థాయిలో రాణించాలి


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న విజయ్‌కుమార్

కర్నూలు(టౌన్): ఒంగోలు ఏబీఎం డిగ్రీ కళాశాల మైదానంలో సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు నిర్వహిస్తున్న సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించాలని రాష్ట్ర ఒలింపిక్ సంఘం సభ్యులు పి.విజయ్‌కుమార్ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో ఆదివారం జిల్లాస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాఫ్ట్‌బాల్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తుండడం శుభపరిణామమన్నారు. జిల్లా సాఫ్ట్‌బాల్ సంఘం కార్యదర్శి టి.గంగాధర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వంద మందికి పైగా బాలబాలికలు ఎంపిక పోటీల్లో పాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రామ్మోహన్, శాంతిరాజు, ప్రతాప్, మాణిక్యం, కల్యాణి(గోనెగండ్ల), అశ్విని(ఆదోని), నాగలక్ష్మి(నంద్యాల), షబానా(శిరివెళ్ల), సాఫ్ట్‌బాల్ కోచ్ విజయ్, సీనియర్ క్రీడాకారులు పర్వేజ్, సలీం, జావిద్ పాల్గొన్నారు.

పల్లకోత్సవానికి సర్వం సిద్ధం


ఉత్సవం కోసం అలంకరించిన ఈరన్న స్వామి పల్లకి

కౌతాళం: ఉరుకుంద ఈరన్న స్వామి శ్రావణ మాస ఉత్సవాలు చివరి అంకానికి చేరాయి. ఇందులో భాగంగా నిర్వహించే పల్లకోత్సవానికి ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. సంప్రదాయం ప్రకారం గ్రామానికి చెందిన ఈరన్న గౌడు ఇంటిలో ఉన్న స్వామివారి పల్లకిని ఆదివారం రాత్రి ఆలయ అర్చకులు వెలుపలకు తెచ్చి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. రాత్రంతా భజనలు నిర్వహిస్తామని ఈఓ మల్లికార్జున ప్రసాద్, పాలక మండలి చైర్మన్ చెన్నబసప్ప తెలిపారు. అనంతరం సోమవారం తెల్లవారుజామున 3గంటలకు కాలినడకన బయలుదేరి కోసిగి మండలం కందుకూరు సమీప తుంగభద్ర నదికి చేరతారు. అక్కడ స్వామివారికి జలాభిషేకం, ఇతర పూజలు అనంతరం తిరిగి బయలుదేరి సాయంత్రం గ్రామానికి చేరుకుంటారు. అక్కడ నుంచి దేవాలయం వరకు ప్రత్యేక డప్పువాయిద్యాలతో స్వామి వారి పల్లకోత్సవం ఆలయానికి చేరుకోవడంతో ఉత్సవాలు ముగుస్తాయని ఈఓ తెలిపారు.

హొళగుంద చేరిన ఎల్లెల్సీ నీరు


హొళగుంద సెక్షన్‌లోకి ప్రవేశిస్తున్న తుంగభద్ర నీరు

హొళగుంద: తుంగభద్ర డ్యాం నుంచి దిగువ కాల్వకు విడుదల చేసిన నీరు ఆదివారం సాయంత్రం హొళగుంద సెక్షన్(210 కి.మీ.)కు చేరింది. ఈ నెల 16న టీబీ బోర్డు అధికారులు తాగునీటి అవసరాల కోసం ఆంధ్రాకు నీటిని విడుదల చేశారు. ఇందుకోసం డ్యాం నుంచి రోజు 500 క్యూసెక్కులు వదులుతున్నారు. హొళగుంద వద్ద కాల్వలో 300 క్యూసెక్కుల ప్రవాహం ఉంది. కాల్వలో గంటకు రెండు కిలో మీటర్ల వేగంతో నీరు పారుతోంది. నెలాఖరు వరకు నీటిని విడుదల చేస్తామని బోర్డు అధికారులు తెలిపారు. ఆదివారం టీబీ డ్యాంలో 1618.02 అడుగుల నీటిమట్టం వద్ద 52.02 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. 5240 క్యూసెక్కుల నీరు డ్యాంకు చేరుతుండగా 700 క్యూసెక్కుల నీటిని బయటకు వదులుతున్నారు.